# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 390 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, గురువారం.19.06.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి






### ఈవేళ మంచిమాట

మనిషి సర్వనాశనం అవ్వడానికి దురాలవాట్లు, చెడు వ్యసనాలే కారణం అనుకుంటారు కానీ...వాటికంటే అతి ప్రమాదమైంది ఇంకొకటి ఉంది అది ఏమిటంటే.. అతి మంచితనం..!

## బనకచర్లపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్!




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 18**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదిత గోదావరి–బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. దీనిపై నేడు హైదరాబాద్ సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్పాయింట్ ప్రజెంటేషన్ ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీల ఎంపీలు హాజరయ్యారు.

## తెలంగాణ సచివాలయంలో ఆర్టీసీలో తొలి మహిళా డ్రైవర్ గా సేవలందిస్తున్న సరితను శాలువాతో సత్కరించి అభినందించిన మంత్రి సీతక్క



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 18**

సరిత ఆదర్శంగా serp ద్వారా మహిళలకు బస్ డ్రైవింగ్ లో శిక్షణ ఇస్తామని వెల్లడించిన మంత్రి సీతక్క మహిళ డ్రైవింగ్ శిక్షణకు రోల్ మోడల్ గా సరితను నియమిస్తామన్న మంత్రి సీతక్క సరిత ఆదర్శంగా మహిళలు డ్రైవింగ్ తోపాటు అని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించిన మంత్రి సీతక్క మహిళలకు ఉచిత బస్ డ్రైవింగ్ శిక్షణ కార్యచరణను ఆవిష్కరించిన మంత్రి సీతక్క

## తెలంగాణ రైజింగ్‌లో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తున్నాం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 18**

రాష్ట్రంలోని మహిళలు ధనిక పెట్టుబడిదారులకు పోటీదారులుగా మారుతున్నారు గూగుల్ ఇన్నోవేటివ్ కంపెనీ.. మాది ఇన్నోవేటివ్ ప్రభుత్వం దేశంలోనే ఉత్తమ పెట్టుబడులకు తెలంగాణ గమ్యస్థానంగా మారుతోంది

## వైరల్ అవుతున్న మంత్రి సీతక్క వాట్సాప్ స్టేటస్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 18**

ప్రతి గడపకు సంక్షేమం చేరినప్పుడే ప్రతి ఇంటా సంతోషం చూసినప్పుడే ఈ మనసుకు నిజమైన సంతృప్తి అణగారిన వర్గాల సమానత్వం కోసం పోరాడిన విప్లవ యోధురాలి ఆవేదన ( పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి

## జత్వానీ కేసులో పిఎస్ఆర్‌కు ఊరట

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

అమరావతి : సినిమా యాక్టర్ కాదంబరి జత్వానీ చేసిన ఫిర్యాదు ఆధారంగా ఇబ్రహీంపట్నం పోలీసులు సీనియర్ ఐపిఎస్ అధికారి పిఎస్ఆర్ ఆంజనేయులుపై నమోదు చేసిన కేసులో తదుపరి చర్యలు హైకోర్టు నిలిపివేసింది. ఇదే కేసులో పలువురు పోలీసు అధికారులు దాఖలు చేసిన పిటిషన్లతో కలిపి పిఎస్ఆర్ వేసిన వ్యాజ్యాన్ని కలిపి విచారణ చేస్తామంది. విచారణను ఈ నెల 30కు వాయిదా వేస్తూ జస్టిస్ నూనెపల్లి హరినాథ్ బుధవారం ఆదేశాలిచ్చారు. జత్వానీ ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పోలీసులు తనపై నమోదు చేసిన కేసును కొట్టేయాలంటూ పిఎస్ఆర్ పిటిషన్ దాఖలు చేశారు. ఇదే తరహాలో ఐపిఎస్ అధికారులు కాంతిరాణా టాటా, విశాల్ గున్నీ, ఇతర పోలీసు అధికారులు వేసిన కేసులను విచారించిన హైకోర్టు వారిపై కూడా కేసు తదుపరి చర్యలు చేపట్టరాదని ఉత్తర్వులు జారీ చేసింది.

## ఫాస్టాగ్ వార్షిక పాస్ ఇదో గేమ్ ఛేంజర్‌పవన్ కల్యాణ్

### ఫాస్టాగ్ వార్షిక పాస్‌ల ప్రకటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం

**ఇది రహదారి ప్రయాణంలో గొప్ప మార్పు తెస్తుందన్న పవన్**

**రూ. 3వేల పాస్‌తో వాహనదారులకు ఆర్థిక వెసులుబాటు**

**కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి పవన్ కృతజ్ఞతలు**

**ఆగస్టు 15 నుంచి ఈ నూతన పాస్ విధానం అమలులోకి**

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 18**

జాతీయ రహదారులపై ప్రయాణించే వారికి ఊరటనిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌ల వ్యవస్థపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తీసుకున్న ఈ నిర్ణయం, భారత రహదారి మౌలిక సదుపాయాల ప్రస్థానంలో ఒక గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుందని ఆయన అభివర్ణించారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ 'ఎక్స్ (ట్విట్టర్)' వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నారు.

ఫాస్టాగ్ వార్షిక పాస్‌లను ప్రవేశపెట్టాలన్న ప్రయాణికుల చిరకాల డిమాండ్‌కు ఈ నిర్ణయంతో సరైన పరిష్కారం లభించిందని పవన్ పేర్కొన్నారు. టోల్ చెల్లింపుల ప్రక్రియను సులభతరం చేయడంతో పాటు ప్రయాణ ఖర్చులను గణనీయంగా తగ్గించడం ద్వారా ప్రైవేటు వాహన యజమానులకు ఈ కొత్త విధానం ఎంతో మేలు చేస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

రూ.3000 వార్షిక పాస్‌తో వాహనదారులకు ఆర్థికంగా ఉపశమనం కలగడమే కాకుండా, దేశవ్యాప్తంగా సున్నితమైన, వేగవంతమైన, ఎలాంటి వివాదాలకు తావులేని విధంగా హైవే ప్రయాణం సాధ్యమవుతుంది" అని జనసేనాని పేర్కొన్నారు.

ముఖ్యంగా టోల్ ప్లాజాల సమీపంలో నివసిస్తూ, తరచూ ప్రయాణించే వారికి ఈ విధానం వల్ల సమయంతో పాటు ఆర్థిక భారం కూడా తగ్గుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.




ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వానికి ప్రజాపాలన పట్ల ఉన్న నిబద్ధతకు నితిన్ గడ్కరీ తీసుకున్న ఈ నిర్ణయం ఒక నిదర్శనమని పవన్ కొనియాడారు.

కాగా, ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌లను ఆగస్టు 15 నుంచి అందుబాటులోకి తీసుకురానున్నట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తాజాగా ప్రకటించిన సంగతి తెలిసిందే. రూ.3000 చెల్లించి ఈ పాస్‌ను పొందవచ్చని ఆయన 'ఎక్స్ (ట్విట్టర్)' లో వెల్లడించారు. గడ్కరీ చేసిన ఈ పోస్టును రీట్వీట్ చేస్తూ పవన్ కల్యాణ్ పైవిధంగా స్పందించారు.

అయితే, ప్రస్తుతం కార్లు, జీపులు, వ్యాన్‌ల వంటి వాణిజ్యేతర వాహనాలకు వర్తించేలా కేంద్రం ప్రకటించిన ఈ పాస్‌కు సంబంధించిన పూర్తిస్థాయి మార్గదర్శకాలు, వర్తించే నిబంధనలు ఇంకా వెలువడాల్సి ఉంది.

## 2027 ఫిబ్రవరి నెలలో జమిలి ఎన్నికలు కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి

**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 18**

భారతదేశం మొత్తం ఒకేసారి 2027 ఫిబ్రవరిలో ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో ఎన్నికలు (జమిలీ) నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధం అవుతుంది.జమిలీ ఎన్నికలకు మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ గారి ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేశారు.కమిటీ కూడా పూర్తీ స్థాయిలో పరిశీలన జరిపి తన నివేదికను కేంద్ర ప్రభుత్వంకు అందజేసింది జమిలి ఎన్నికలు జరగాలి అంటే రాజ్యాంగంలో 5 ఆర్టికల్స్(ఆర్టికల్ 83,85,172,174,356) లు రాజ్యాంగ సవరణ బిల్లు ద్వారా చెయ్యాలని సూచించింది.ఈ బిల్లు ఆక్సెప్ట్ అవ్వాలి అంటే లోక్ సభ,రాజ్య సభ లో 67% మంది సపోర్ట్ చెయ్యాలి.14 రాష్ట్రాలు అసెంబ్లీ లు సపోర్ట్ చెయ్యాలి.అలా మద్దతు ఇస్తే బిల్లు రాజ్యాంగ పరిధిలోకి వస్తుంది.ఈ బిల్లు 2024 ఈ శీతాకాల సమావేశాల్లోనే పార్లమె0టులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టనుంది ఈ బిల్లుకు పార్లమెంట్ లో మద్దతు లభిస్తే



2027 ఫిబ్రవరిలో ఉత్తర ప్రదేశ్ ఎన్నికలతో పాటు దేశం మొత్తం అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికలు నిర్వహిస్తుంది. ఈ ఎన్నికలు జరిగిన 100 రోజుల తర్వాత మున్సిపల్, గ్రామ పంచాయితి ఎన్నికలు నిర్వహిస్తుంది. దేశం మొత్తం పరిపాలన సౌలభ్యం కొరకు ఈ జమిలి ఎన్నికలు జరపనున్నట్లు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు.

## గవర్నమెంట్ పాఠశాలల్లో లక్ష దాటిన అడ్మిషన్లు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 18**

తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు వేగంగా జరుగుతున్నాయి. ప్రారంభమైన ఐదు రోజుల్లోనే 1.17 లక్షల మంది విద్యార్థులు చేరారు అని విద్యాశాఖ అధికారులు వెల్లడించారు. ఇందులో ఫస్ట్ క్లాసులోనే 55,000 మందికిపైగా చేరడం విశేషం. ప్రైవేట్ పాఠశాలల నుంచి 18,000 మంది మారినట్లు తెలుస్తోంది. బడి బాట కార్యక్రమం మంచి ఫలితాలు ఇస్తోందని అధికారులు పేర్కొనగా, మొత్తం అడ్మిషన్ల సంఖ్య 2 లక్షలు దాటే అవకాశముందని అంచనా.



## సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బ్రహ్మోస్ ఏరోస్పేస్ ప్రతినిధి బృందం

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 18**

సీఎంను కలిసిన బ్రహ్మోస్ ఏరోస్పేస్ ఎండీ / సీఈఓ డా. జైతీర్థ్ ఆర్.జోషి, బ్రహ్మోస్ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సూరంపూడి సాంబశివప్రసాద్, DRDL డైరెక్టర్ జీఏ శ్రీనివాస మూర్తి హైదరాబాద్ నగరంలో బ్రహ్మోస్ ఏరోస్పేస్ సంస్థను విస్తరించాలని కోరిన సీఎం హైదరాబాద్, బెంగుళూరు డిఫెన్స్ కారిడార్ ఏర్పాటు చేసేందుకు అనుకూలమైనవని వివరించిన సీఎం దేశంలో పెట్టుబడులకు తెలంగాణ అనుకూల ప్రదేశమన్న రేవంత్ సానుకూలంగా స్పందించిన బ్రహ్మోస్ ఏరోస్పేస్ బృందం.




# బాలాజీ వైన్స్ పై వనపర్తి జిల్లాకలెక్టర్ ఆఫీస్ లో ఫిర్యాదు

ఐ హె ఓ ఆర్ తెలంగాణ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ అజయ్ కుమార్



నివాస్ న్యూస్ ప్రతినిధి వైన్స్ లకు ట్రేడ్ లైసెన్స్ అవసరం లేదంటున్న ఆప్కారి శాఖ ఎస్సై, మరియు సీఐ. ప్రతి వ్యాపార సంస్థకు ట్రేడ్ లైసెన్స్ కచ్చితంగా అవసరం అని తేల్చి చెప్పిన మున్సిపల్ కమిషనర్ ఆప్కారి శాఖ ఎస్ ఐ, సి ఐ లు ఎందుకు అలా చెప్పారు మక్తల్ నియోజకవర్గం ఆత్మకుర్ మున్సిపల్ కేంద్రంలో స్థానిక సోం సాగర్ నందు గల బాలాజీ వైన్స్ ను వెంటనే తరలించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఆప్కారి శాఖ సూపర్డెంట్ కి ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ తెలంగాణ స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ అజయ్ కుమార్ వినతి పత్రం సమర్పించడం జరిగింది. అక్కడ వైన్స్ ఉండడం వలన యువకులు మద్యం తాగి కాలనీల చుట్టూ తిరిగి తో ప్రజలకు మరియు మహిళలకు తీవ్ర ఇబ్బందికర వాతావరణం ఏర్పడుతుంది అదేవిధంగా ట్రేడ్ లైసెన్స్ మరియు ఫైర్ సేఫ్టీ లైసెన్స్ కూడా ఈ సంవత్సరానికి సంబంధించినటువంటివి లేవు కాబట్టి ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని వనపర్తి జిల్లా ఆప్కారి శాఖ సూపర్ ఇండెంట్ సరైన విచారణ జరిపించి ప్రజలకు ఇబ్బంది కలిగించే బాలాజీ వైన్స్ ను వెంటనే తరలించాలని వినతి పత్రం సమర్పించడం జరిగింది.


# హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయంలో బాంబు కలకలం



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 18

ఎయిర్పోర్ట్ కు మెయిల్ పంపి బెదిరించిన ఆగంతకులు. అప్రమత్తమైన తెలంగాణా స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్, సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్, ఇతర భద్రతా బలగాలు. ఎయిర్పోర్ట్ ఉద్యోగులు, సిబ్బంది బైటకు తరలింపు. రంగంలోకి దిగిన స్నిఫ్ఫర్ డాగ్స్, బాంబ్ డిటెక్షన్ స్క్వాడ్. ఎయిర్పోర్ట్ ను అణువణువు గాలిస్తున్న జాగిలాలు, బాంబ్ ఎక్స్ ప్లోజివ్ ఎక్స్ పర్ట్స్. అత్యవసర సహాయక సిబ్బందిని సైతం రప్పించిన ఎయిర్పోర్ట్ అథారిటీ. దర్యాప్తు ప్రారంభించిన సైబర్ క్రైం అధికారులు. మెయిల్ పంపిన వాళ్ల క్రెడెన్షియల్స్ కనుగొనేందుకు కసరత్తు ప్రారంభం.

# హెచ్ వై డి ఆర్ ఆర్ లో పెరగనున్న నియోజకవర్గాలు



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 18

హెచ్ వై డి. ఆర్ ఆర్ జిల్లాల్లో నియోజకవర్గాల సంఖ్య పెరగనుంది. ప్రస్తుతం ఉమ్మడి ఆర్ ఆర్ లో 14, హెచ్ వై డిలో 15 ఉండగా ఆర్ ఆర్ .లో 9, హెచ్ వై డి.లో 2 సీట్లు పెరగనున్నాయి. 2 జిల్లాల్లో నియోజకవర్గాల సంఖ్య 40కి పెరగనుంది. 2027 మార్చి నాటికి జనాభా లెక్కలు పూర్తికానుండగా అదే ఏడాది చివర్లో కొత్త నియోజకవర్గాలు ఏర్పాటు కానున్నాయి. 2001 సెన్సస్ ప్రకారం సగటున 2,30,064 మందిని నియోజకవర్గానికి కేటాయించనుంది. దీనికి 10% అటుఇటుగా కేటాయింపులు ఉండొచ్చు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యం


అరకులోయ:నివాస్ న్యూస్ ప్రతినిధి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడమే తమ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ ఏ పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల స్పష్టం చేశారు. బుధవారం అరకులోయ సందర్శించిన ఆమె అల్లూరి, మన్యం జిల్లా నాయకులు కార్యకర్తలతో స్థానిక పర్యాటకశాఖ పున్నమిలో సమావేశం నిర్వహించి పార్టీ బలోపేతంపై తీసుకోవాల్సిన నిర్ణయాలు,అభిప్రాయాలు, సలహా సూచనలను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలిసిన విలేకరులతో ఆమె మాట్లాడుతూ, రాష్ట్రంలో నిజాయితీ కలిగింది ఒక కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని ఆమె అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రజా సమస్యలను గాలికొదిలి పని చేస్తున్నారని ఆమె అన్నారు. ప్రజలకు అండగా నిలబడి పోరాటం చేస్తున్నది పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని ఆమె తెలిపారు. ప్రజా సమస్యలపై, ఏపీకి ప్రత్యేక హొదాపై బిజెపితో పోరాడుతున్నది కాంగ్రెస్ పార్టీ యేనని ఆమె అన్నారు. కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం చేయవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి, మన్యం జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన.వారిని పరామర్శించిన మంత్రి వాకిటి శ్రీహరి



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ నియోజకవర్గ0 మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆదేశించిన మంత్రి వద్వాట్ గ్రామానికి చెందిన లలిత భర్త అశోక్ మహబూబ్ నగర్ వెళ్ళి తిరిగి మక్తల్ కు వస్తుండగా మార్గమధ్యంలో బంద్రపల్లి దగ్గర లలిత రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు హుటాహుటిన ఆసుపత్రికి తరలిస్తుండగా విషయం తెలుసుకున్న మంత్రి గారు ఆసుపత్రికి వెళ్లి బాధితురాలి పరిస్థితిని చూసి ఆసుపత్రికి చెందిన డాక్టర్లతో గాయాల పాలైన లలితకు అత్యవసర సేవలు అందించాలని మెరుగైన వైద్యం చేయాలని డాక్టర్లను ఆదేశించిన తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక పాడి పరిశ్రమ మత్స్య క్రీడలు మరియు యువజన శాఖ మంత్రి వర్యులు వాకిటి శ్రీహరి అనంతరం బాధితురాలి కుటుంబ సభ్యులతో మీరు ఆధారపడవద్దని ధైర్యంగా ఉండమని మీకు ఏ అవసరం వచ్చినా మీకు అందుబాటులో ఉంటానని మంత్రి అన్నారు


# కులగణనతోనే పంచాయతీ ఎన్నికలు ఆలస్యం మంత్రి పొన్నం ప్రభాకర్




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 18

కుల గణన చట్టం చేసి గవర్నర్ ఆమోదం తెలిపిన తర్వాత కేంద్రానికి పంపించామని.. అందువల్లే స్థానిక సంస్థల ఎన్నికలు కొంత ఆలస్యం అవుతున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం పాపయ్యపేటలో మంగళవారం ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలపై కొంత మంది కావాలని అపోహలు సృష్టిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ సర్కార్ 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తోందని, ఇందులో ఎలాంటి అనుమానాలు లేవని స్పష్టం చేశారు. వంద శాతం రిజర్వేషన్లు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. అనంతరం తాటి వనంలో గీత కార్మికులతో మాట్లాడారు. గీత కార్మికులు ఇచ్చిన ముంజల రుచి చూశారు.

# జంపన్న వాగు అభివృద్ధికి రూ. 5 కోట్లు మంజూరు



ములుగు నివాస్ న్యూస్ జూన్ 18

మంత్రి సీతక్క విజ్ఞప్తి మేరకు ములుగు జిల్లా జంపన్న వాగు రివర్ ఫ్రంట్ అభివృద్ధికి రూ. 5 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం మేడారం సమక్క – సారలమ్మ జాతరలో జంపన్న వాగుకు ఎంతో ప్రాముఖ్యత భక్తులు పవిత్ర స్నానమాచరించే స్థలంగా ప్రాచుర్యం జంపన్న వాగులో ప్రతి రోజూ వేలాది పర్యాటకుల పవిత్ర స్నానాలు ఈ నేపథ్యంలో జంపన్న వాగు అభివృద్ధికి రూ. 5 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన మంత్రి సీతక్క

# నేటి నుంచి టెట్ పరీక్షలు



హైదరాబాద్, నివాస్ న్యూస్ జూన్ 18

పాఠశాల విద్యాశాఖ నిర్వహించే ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)లు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 15 జిల్లాల్లో 66 కేంద్రాల్లో ఈ పరీక్షలు నిర్వహిస్తున్నామని, అన్ని ఏర్పాట్లు పూర్తచేశామని టీజీటెట్ చైర్పర్సన్, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ తెలిపారు. పరీక్షకు మొత్తం 1,83,653 మంది దరఖాస్తు చేసుకోగా వీరిలో పేపర్–1 కోసం 63,261, పేపర్–2 కోసం 1,20,392 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఉపాధ్యాయ అర్హత పరీక్షను ప్రతి ఏటా రెండుసార్లు నిర్వహిస్తుండగా.. ఈ ఏడాదికి సంబంధించి ఇది మొదటి పరీక్ష కానుంది.

# కార్యకర్తలకే ఇందిరమ్మ ఇళ్లు - అర్హులకు అందని సంక్షేమ పథకాలు





వరంగల్ నివాస్ న్యూస్ ప్రతినిధి

వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలోని 16వ డివిజన్ గరీబ్ నగర్ లో ఇందిరమ్మ ఇండ్లలో అక్రమాలు జరిగాయి అని స్థానిక కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ ఆరోపించారు.. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు లో స్థానిక పరకాల ఎమ్మెల్యే కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, తన అనుచరులకు మాత్రమే కేటాయించి అసలైన అర్హులను విస్మరించారు అని, గతంలో గృహలక్ష్మి పథకం కింద మంజూరు అయి ప్రొసీడింగ్స్ అందుకునే లోపు ప్రభుత్వం మారడంతో పిల్లర్లు సైతం నిర్మించుకున్న వికలాంగురాలు నిరాశ్రయురాలు అయింది, గతంలో ఎన్నికల సందర్భంగా వికలాంగులకు డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని చెప్పి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట తప్పాడని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని లేని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తీరును ఎండగడతామని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీల అమలు కోసం ప్రజలతో కలసి పోరాడుతామన్నారు .. ఈ కార్యక్రమంలో 16వ డివిజన్ బీ.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు పోగుల. సంజీవ,గ్రామ పార్టీ నాయకులు బొజ్జం.తిరుపతి, నరసింహ,. అంజాద్, బొంత.రవి,ఏడాకుల. మోహన్ రెడ్డి,రాజారాం, కన్నేబోయిన.రాజు, మెండు.రామకృష్ణ, రాజేందర్,మురళి, యశోద,అశోక్,చిరు, మరియు పాల్గొన్నారు..

# ఎన్నాళ్లకెన్నాళ్లకు 54 ఏండ్ల తర్వాత ఎములాడ రోడ్డు విస్తరణకు మోక్షం

## మూలవాగు బ్రిడ్జి నుంచి ఆలయం వరకు మొదలైన పనులు

## 80 ఫీట్ల వెడల్పుతో రోడ్డు విస్తరణకు చర్యలు

## హర్షం వ్యక్తం చేస్తున్న పట్టణ ప్రజలు

రాజన్న సిరిసిల్ల జిల్లా నివాస్ న్యూస్ జూన్ 18

వేములవాడ, ఐదున్నర దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న వేములవాడ రోడ్డు విస్తరణ పనులకు ఎట్టకేలకు మోక్షం కలిగింది. వేములవాడ విస్తీర్ణం, జనాభాతో పాటు ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. దీంతో తిప్పాపూర్ బస్టాండ్ నుంచి రాజన్న ఆలయానికి చేరుకునేందుకు భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆది, సోమవారాల్లో అయితే ఈ సమస్య మరింత తీవ్రమవుతోంది. దీంతో వేములవాడలోని మూలవాగు బ్రిడ్జి నుంచి ఆలయం వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

1971లోనే ప్రపోజల్స్

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి దేవాలయం సమీపంలో రోడ్లు ఇరుకుగా ఉండడంతో వీటిని విస్తరించాలనే డిమాండ్ 54 ఏండ్లుగా ఉంది. ఆలయానికి వెళ్లే రోడ్డు విస్తరణకు చర్యలు చేపట్టాలని 1971లో అప్పటి సెస్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావుతో పాటు కొందరు స్థానికులు కోరడంతో అప్పటి ఉమ్మడి కరీంనగర్ కలెక్టర్ వెంకటరమణ ప్రపోజల్స్ రెడీ చేశారు. అయితే కొందరు స్థానిక నాయకులు వ్యతిరేకించడంతో రోడ్ల విస్తరణ ప్రపోజల్స్ స్టేజ్‌లోనే ఆగిపోయింది. అప్పట్లో తిప్పాపూర్ బ్రిడ్జి నుంచి వచ్చే లారీలు, బస్సులు రాజన్న ఆలయం ముందు నుంచే వెళ్లేవి. రోడ్డు ఇరుకుగా ఉండడంతో వావాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడేవి. ట్రాఫిక్‌ను తగ్గించాలన్న ఉద్దేశంతో 1993లో అప్పటి సీఎం కోట్ల విజయభాస్కర్‌రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కనుమూరి బాపిరాజు అధ్వర్యంలో బైపాస్ నిర్మించారు. ఈ రోడ్డు పూర్తి కావడంతో ఆలయానికి వెళ్లే రోడ్డు వెడెల్పు డిమాండ్ వెనక్కివెళ్లింది. అలాగే తిప్పాపూర్ బ్రిడ్జి నుంచి మటన్ మార్కెట్ వరకు ఉన్న రోడ్డు మసీదు మీదుగా వంకరగా ఉండడంతో ప్రస్తుత అమరవీరుల స్థూపం నుంచి మటన్ మార్కెట్ వరకు 1989లో ఒకసారి విస్తరించారు. స్మితా సబర్వాల్ కరీంనగర్ కలెక్టర్‌గా పనిచేసిన టైంలో 100 ఫీట్ల రోడ్డుగా విస్తరించాలని ప్రపోజల్స్ చేశారు. మార్కింగ్ చేసిన తర్వాత ఒత్తిళ్లు పెరగడంతో విస్తరణపై వెనక్కి తగ్గారు.

పెరిగిన పట్టణం, భక్తులు

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత వేములవాడ రాజరాజేశ్వరస్వామి దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. కొన్నేండ్లుగా వీఐపీల తాకిడి కూడా ఎక్కువగా ఉంటోంది. వేములవాడకు తెలంగాణ రాష్ట్రంతో పాటు ఏపీ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివస్తుంటారు. ఆది, సోమ వారాల్లో అయితే ఈ రద్దీ మరింత ఎక్కువగా ఉంటోంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు తిప్పాపూర్ వద్ద గల బస్టాండ్‌లో దిగి రాజన్న ఆలయానికి చేరుకోవడం ఇబ్బందిగా మారింది. రద్దీ రోజుల్లో అయితే కనీసం కాలినడకన సైతం వెళ్లలేని పరిస్థితి నెలకొంది. దీనికి తోడు వేములవాడ పట్టణం సైతం రోజురోజుకూ విస్తరిస్తోంది. పట్టణ జనాభా గతంలో 10 వేలలోపు ఉండగా.. ప్రస్తుతం 60 వేలకు చేరుకుంది.




గతేడాది శంకుస్థాపన చేసిన సీఎం

బీఆర్ఎస్ తొమ్మిదిన్నరేండ్ల పాలనలో వేములవాడ ఆలయాన్ని పట్టించుకోలేదు. ఆలయ అభివృద్ధికి రూ.100 కోట్లు ఇస్తామని ప్రకటించిన అప్పటి సీఎం కేసీఆర్... ఆ తర్వాత ఆ హామీని విస్మరించడంతో పనులు ముందుకు సాగలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ తీసుకోవడంతో పనుల్లో కదలిక వచ్చింది. వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి, రోడ్డు విస్తరణ పనులకు గతేడాది నవంబర్ 20న సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు.

ఎట్టకేలకు ప్రారంభమైన విస్తరణ పనులు

స్థానికులతో పాటు భక్తుల సమస్యను పరిష్కరించేందుకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో 54 ఏండ్లుగా ప్రపోజల్స్‌కే పరిమితమైన పనులు ఎట్టకేలకు రెండు రోజుల కింద ప్రారంభం అయ్యాయి. పట్టణంలోని మూలవాగు బ్రిడ్జి నుంచి దేవాలయం వరకు 750 మీటర్ల మేర 80 ఫీట్ల వెడల్పుతో రోడ్డు విస్తరణ పనులు మొదలుపెట్టారు. ఇందుకు రూ. 47 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు.

రోడ్డు విస్తరణలో 260 మంది ఇండ్లు కోల్పోతుండగా... ఇందులో 100 మందికి ఇప్పటికే నష్టపరిహారం చెక్కులు అందజేశారు. దుకాణాలు, ఇండ్లు ఖాళీ చేయాలని 15 రోజుల కిందే నోటీసులు జారీ చేసిన ఆఫీసర్లు.. ఆదివారం భవనాల తొలగింపు ప్రారంభించారు. కోర్టు స్టే ఉన్న ఇండ్లు మినహా మిగతా వాటిని తొలగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఎలాంటి ఘటనలు జరగకుండా అడిషనల్ ఎస్పీ చంద్రయ్య అధ్వర్యంలో 200 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. పనులను సోమవారం కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, వేములవాడ ఆర్డీవో రాధాబాయి పరిశీలించారు.

వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి, రోడ్ల వెడెల్పును గత సీఎం కేసీఆర్ పట్టించుకోలేదు. ఆలయ అభివృద్ధికి రూ.100 కోట్లు విడుదల చేస్తున్నట్లు ప్రకటించి.. ఆ తర్వాత పట్టించుకోకుండా దేవుడినే మోసం చేశారు. ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్న రోడ్డు వెడెల్పు పనులు ప్రస్తుతం ప్రారంభమయ్యాయి. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పట్టణాన్ని అభివృద్ధి చేస్తాం. రోడ్డు ఇన్ వెడల్పులో ఇండ్లు కోల్పోతున్న వారికి 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇచ్చాం.

# 150 పడకల ఆసుపత్రి. పనులను పర్యవేక్షించిన మంత్రి వాకిటి శ్రీహరి

నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో 150 పడకల ఆసుపత్రి పనులను పర్యవేక్షించిన తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక పాడి పరిశ్రమ మత్స్య క్రీడలు మరియు యువజనుల శాఖ మాత్యులు వాకిటి శ్రీహరి మక్తల్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా సుమారు 55 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న నూతన 150 పడకల ఆసుపత్రి పనులను పరిశీలించి ఆసుపత్రి పనుల్లో నాణ్యత లోపాలు లేకుండా శరవేగంగా పనులు జరగాలని సంబంధిత అధికారులను కాంట్రాక్టర్ను ఆదేశించిన మంత్రివర్యులు ఇట్టి



కార్యక్రమంలో మంత్రి తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు రవికుమార్, లక్ష్మారెడ్డి ,కోళ్ల వెంకటేష్, గడ్డంపల్లి హనుమంతు, ఆనంద్ గౌడ్, రాయ్ కోడ్ ఆనంద్ ,లక్ష్మణ్ సింగ్, బోయ వెంకటేష్ ,అడ్వకేట్ శ్రీనివాస్, వాకిటి శ్యామ్, గద్వాల్ రవి, నాగరాజ్, కల్లూరి గోవర్ధన్, నీలప్ప ముదిరాజ్, శివరాంరెడ్డి, దండు రాము తదితరులు పాల్గొన్నారు

## రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా ములుగు లో బైక్ ర్యాలీ

### మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు మహిళ రేగ కళ్యాణి



**ములుగు జిల్లా నివాస్ న్యూస్ జూన్ 18**

రాహుల్ గాంధీ జన్మదినోత్సవం సందర్భముగా ఏర్పాటు చేసిన వైట్ టీ షర్ట్ మూవ్మెంట్ కార్యక్రమానికి ములుగు జిల్లాలోని అన్ని మండలాల నుండి మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ తరలి వచ్చి బైక్ ర్యాలీనీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ గురువారం అనగా ములుగు జిల్లా ఇంచర్ల గ్రామంలోని ఎం.ఆర్. గార్డెన్స్ యందు భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ గజన్మదినోత్సవం సందర్భముగా బైక్ ర్యాలీతో పాటుగా భారీ బహిరంగ సభ నిర్వహించనైనది. ఇట్టి సభకు తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి దనసరి సీతక్క , ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కమిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి , ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ విచ్చేస్తున్నారు. కావున ములుగు జిల్లాలోని అన్ని మండలాల నుండి మహిళా కాంగ్రెస్ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మరియు అభిమానులు అందరూ హాజరయి బైక్ ర్యాలీని మరియు బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ.

## ఫోన్ ట్యాపింగ్ సంచలనం




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 18**

టెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో పెద్ద ఎత్తున అనేక విషయాలు బయటపడ్డాయి. సిట్ విచారణలో ఆంధ్ర, తెలంగాణలకు చెందిన 1000ం రాజకీయ నేతల ఫోన్లు ట్యాప్ అయినట్టు వెల్లడైంది. ట్యాపింగ్లో తెలంగాణలోని 650 మంది కాంగ్రెస్ నేతల ఫోన్లు ట్యాప్ చేసినట్లు తెలిసింది. 2018 నుండి 2023 మధ్య ఈ వ్యవహారం కొనసాగినట్టు అధికారుల వెల్లడి. ఇవాళ కీలక నేతల విచారణ చేపట్టిన సిట్.

## సింగయ్య మృతికి జగన్ కాన్వారుకు సంబంధం లేదు



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

గుంటూరు జిల్లా ప్రతినిధి : అనుమతి లేకుండా, ఆంక్షలు ఉల్లంఘించి ప్రదర్శనలు చేసిన వైసిపి నేతలపై చట్టపరమైన చర్యలు ఉంటాయని ఐజి సర్వశ్రేష్ఠ త్రిపాఠి, గుంటూరు జిల్లా ఎస్పి సతీష్కుమార్ చెప్పారు. గుంటూరులోని జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం వారు మీడియాతో మాట్లాడారు. మాజీ సిఎం వైఎస్ జగన్ సత్తెనపల్లి పర్యటనకు వెళ్తుండగా ఏటుకూరు వద్ద ఒక టాటా సఫారీ వాహనం కాన్వారును అనురిస్తూ చీలి సింగయ్య అనే వ్యక్తిని ఢకొరెదన్నారు. దీంతో అతను గాయపడి ఫుట్ఫాత్ పై పడి ఉండగా పోలీసులు 108 వాహనంలో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారని, చికిత్స పొందుతుండగానే ఆయన మృతి చెందాడని తెలిపారు. కాన్వారు వెళ్తున్నప్పుడు జనంలో నుండి పూలు చల్లడానికి ముందుకు వచ్చి వెంగళాయపాలేనికి చెందిన చీలి సింగయ్య అనే వ్యక్తి కింద పడిపోగా, కాన్వారుకి 50 మీటర్ల ముందు వెళ్తున్న వాహనం అతని భుజంపై వెళ్లగా అతను తీవ్రంగా గాయపడ్డాడని, కొంతసేపు ఎవ్వరూ పట్టించుకోలేదని చెప్పారు. సింగయ్యను కానిస్టేబుల్ రాజశేఖర్, మరొకరు కలిసి ఆస్పత్రికి తరలించారన్నారు. సింగయ్య మృతికి జగన్ కాన్వారు కారణం కాదన్నారు. సత్తెనపల్లి పర్యటనకు వెళ్లేందుకు కాన్వారుతో పాటు మూడు వాహనాలకే అనుమతులు ఇచ్చామని, కానీ సుమారు 30-35 వాహనాలు కూడా కాన్వారులో వచ్చాయని చెప్పారు.

## వీర జవాన్ మురళినాయక్ కుటుంబానికి 50 లక్షల చెక్ అందజేత



**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 18**

5 ఎకరాల భూమి పట్టా గోరంట్లలో 6 సెంట్ల ఇంటి పట్టా అందించిన మంత్రి సవిత వీర జవాన్ మురళి కుటుంబానికి అండగా ఉంటాం త్వరలో మురళి విగ్రహం ఆవిష్కరణ కల్లితాండాకు మురళినాయక్ పేరుగ మార్పు మురళినాయక్ తల్లిదండ్రులకు వందనం చేసిన మంత్రి సవిత.

## జగన్ సత్తెనపల్లి పర్యటనకు షరతులతో కూడిన అనుమతి



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 18**

జగన్తో పాటు 100 మందికే అనుమతి ఇచ్చిన పోలీసులు జగన్ సెక్యూరిటీ కాన్వాయ్తో పాటు 3 వాహనాలకు అనుమతి ఎక్కువమందిని సమీకరిస్తే చట్టప్రకారం చర్యలు-ఎస్పీ

## గుంటూరు జగన్ కాన్వాయ్ లో వాహనం ఢీకొని వ్యక్తి మృతి



**గుంటూరు నివాస్ న్యూస్ జూన్ 18**

ఏటుకూరు బైపాస్ దగ్గర ఘటనతీవ్రగాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బాధితుడు మృతి.

## రైతు భరోసా ఎల్లుండి వరకే ఛాన్స్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 18**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఆర్థిక భద్రత కల్పించే లక్ష్యంతో అమలు చేస్తున్న రైతు భరోసా పథకాన్ని మరింత విస్తృతం చేసింది.

ఇటీవల భూముల యాజమాన్యం పొందిన రైతులకు కూడా ఈ పథకాన్ని వర్తింపజేయాలని నిర్ణయించింది. జూన్ 5 లోపు భూముల రిజిస్ట్రేషన్ పూర్తయిన వారు అర్హులుగా పరిగణించబడతారు. ఈ నిర్ణయం ద్వారా కొత్తగా భూములు పొందిన వర్గాలకు భారీగా లాభం చేకూరనుంది.

దరఖాస్తు విధానం మరియు గడువు

రైతు భరోసా కోసం అర్హులైన వారు ఈ నెల 20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తు కోసం సంబంధిత ఏఈవో (%ూజుూ%) వద్ద రైతులు తమ పట్టాదారు పాస్బుక్, బ్యాంక్ పాసు పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ లతో కలిసి హాజరై, పోర్టల్లో నమోదు చేసుకోవాలి. అధికారికంగా నమోదు పూర్తయ్యే?టు వారికి పథకం కింద నిధులు అకౌంట్లలో జమ అవుతాయి. ఈ గడువు తరువాత కొత్త దరఖాస్తులు పరిగణలోకి తీసుకునే అవకాశాలు తగ్గే అవకాశం ఉంది.

ఇప్పటికే 3,902 కోట్లు జమ

ఇప్పటికే రైతు భరోసా పథకం కింద 51.70 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.3,902 కోట్లు జమ చేసినట్టు ప్రభుత్వం ప్రకటించింది. ఇది రాష్ట్రవ్యాప్తంగా రైతుల ఆర్థిక స్థిరతను పెంచేందుకు తీసుకున్న కీలక చర్యగా చెబుతున్నారు. భవిష్యత్లో కూడా పథకం అమలు పారదర్శకంగా కొనసాగించేందుకు ప్రభుత్వం అవసరమైన మార్గదర్శకాలను రూపొందించనుంది. మరికొద్ది రోజులు మాత్రమే గడువు ఉండటంతో, అర్హులు తక్షణమే దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## వికసిత్ భారతదేశపు అమృతకాలం సేవ, సుపరిపాలన, సంక్షేమానికి నేటితో ఏకాదశము కాలము(11సంవత్సరాలు,



వరదయ్యపాలెం మండలం బుధవారం ఉదయం 10.30 నిలకు స్థానిక రాజమాత కాంప్లెక్స్ నందు (వరదయ్యపాలెం మండల అధ్యక్షుడు ఇంటిదగ్గర నిర్వహించడం జరిగింది) భారతీయ జనతా పార్టీ వికసిత భారత్ సంకల్ప సభ" ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం వరదయ్యపాలెం మండల అధ్యక్షులు దిలీప్ రాయల్ ఆధ్వర్యం లో నిర్వహించడం జరిగింది. ఈ సభా కార్యక్రమానికి మాజీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ చంద్రప్ప అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్త గా తిరుపతి జిల్లా మోది 11 సం. ల పాలన మరియు యోగ దినోత్సవ కార్యక్రమ కో కన్వీనర్ తిరుపతి జిల్లా అధ్యక్షులు సత్యవేడు మునికృష్ణయ్య మరియు తిరుపతి జిల్లా కార్యవర్గ సభ్యులు గురుదేవ్, వరదయ్యపాలెం మండలం మాజీ అధ్యక్షులు వేలూరు పురుషోత్తం, హాజరైనారు. ఈ సభను ఉద్దేశించి తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రప్ప మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు కార్యకర్తలకు నాయకులకు క్లుప్తంగా వివరించారు అనంతరం వికసిత్ భారత్ ప్రతిజ్ఞ వచ్చిన కార్యకర్తలతో నాయకులతో చేపించారు. వికసిత భారత్ 2047 ప్రతిజ్ఞ అనే నేను చైతన్యవంతుడైన భారత పౌరుడిగా 2047 నాటికి వికసిత భారత్ సంకల్పాన్ని నెరవేర్చడానికి ఈ ప్రతిజ్ఞ చేస్తున్నాను. నేను నా ఓటు హక్కును వినియోగించి, ఇతరులను వారి ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రోత్సహించి మన రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రజాస్వామ్య విలువలను నిలబెడతాను. ప్రజా ఆస్తుల పరిరక్షణను మరియు పరిశుభ్రతను నా నైతిక బాధ్యతగా గుర్తించి స్వచ్ఛమైన, సుందరమైన, సుసంపన్నమైన మరియు ఆరోగ్యకరమైన భారతదేశాన్ని నిర్మించడానికి సహకారం అందిస్తాను. కుల, మత, భాష, లింగ మరియు ప్రాంతీయ బేధాలను అధిగమించి జాతీయ సమైక్యత, సమగ్రత మరియు సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాను. భారతదేశ సాంస్కృతిక వైవిధ్యాన్ని మరియు ఘనమైన వారసత్వాన్ని గౌరవిస్తాను.మహిళల గౌరవమర్యాదలను పెంచుతూ వారి సాధికారతను ప్రోత్సహించేందుకు కట్టుబడి ఉంటాను. జాతీయ నిర్మాణానికి కీలకమైన విద్య, పర్యావరణ పరిరక్షణ, నీటి సంరక్షణ మరియు శక్తి సద్వినియోగం వంటి రంగాల్లో ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటాన అవినీతి రహిత, వివక్ష లేని, సామరస్యపూర్వకమైన సమాజాన్ని నిర్మించడానికి దోహదపడతాను. వలసవాద భావజాలం మరియు వారసత్వ రాజకీయాల దుష్ప్రభావాలకు వ్యతిరేకంగా గళాన్ని వినిపిస్తాను. స్వావలంబన దిశగా భారత్ చేసే ప్రయాణానికి మద్దతుగా వైజ్ఞానిక దృక్పథం, సృజనాత్మకత, సాంకేతిక పురోగతిని స్వీకరిస్తూ ముందుకు సాగుతాను. ప్రజా జీవితంలో ఎల్లప్పుడు నిజాయితీ, పారదర్శకత పాటిస్తూ జాతి ప్రయోజనాల పట్ల తిరుగులేని నిబద్ధతతో వ్యవహరిస్తాను. బాధ్యతాయుతంగా, కర్తవ్య బద్ధుడనై, దేశభక్తి గల పౌరుడిగా దేశానికి సేవ చేస్తాను. దేశ సేవనే అత్యున్నతంగా భావిస్తాను. వికసిత భారత్ 2047 కలను సాకారం చేసుకోవడానికి కృషి చేస్తానని, తను, మన, ధనముల ద్వారా మనస్ఫూర్తిగా సహకరిస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. ఈ ప్రతిజ్ఞకు నేను ఇప్పుడు, ఎప్పుడు, ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటాను. జై హింద్ భారత్ మాతా కీ జై ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ, బొగ్గల సుబ్రహ్మణ్యం, బొగ్గల యేసు, బాబు రెడ్డి, ఎం జె కుమార్, గుత్తి త్యాగరాజు, భరణి ఫోటో స్టూడియో, లోకేష్, దేవ అయ్యప్ప, మోహన్ శెట్టి, సల్ల రవి, దొరబాబు, సూర్య, చక్రి, తదుతరి భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు. తెలుగు వార్త న్యూస్ వెట్టి.ఇళయరాజ సత్య వేడు రిపోర్టర

## విశాఖ జోన్ 3 గెడ్డలోని డోర్48-1-5 ప్రక్కన గెడ్డలో శ్రీనగర్అక్రమ నిర్మాణం

**విశాఖపట్నం నివాస్ న్యూస్ జూన్ 18**



ప్లానింగ్ సెక్రెటరీ కళ్యాణి కను సైకలోని అక్రమ నిర్మాణం భారీ మొత్తంలో మామూలు తీసుకున్నట్టు ఆరోపణ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం టౌన్ ప్లానింగ్ అధికారులకు లక్షల్లో పంపకాలు ప్లానింగ్ సెక్రటరీ సూత్రధారి పాత్రధారి బిల్డింగ్ యజమానులు ఎంగిలి మెతుకులకు ఆశపడుతున్న ప్లానింగ్ సెక్రటరీ . ఈ అక్రమ నిర్మాణం పైన్యూస్ త్రిబుల్ త్రి కథనాలకు కొంతకాలంగా ఆగిన ఈ నిర్మాణం మళ్లీ పునర్మాణం అవుతుంది దీనికి ప్లానింగ్ సెక్రటరీ అని గట్టిగా ఆరోపణలు వినిపిస్తున్నాయి నిర్మాణం జరుగుతునేటప్పుడు ప్లానింగ్ సెక్రటరీ అక్రమ నిర్మాణాన్ని నిలపవేయ్యా ఆదేశాలు ఉన్నప్పటికీ వారిచ్చే సొమ్ముతోని చూసి చూడనట్టు వ్యవహరించడం ఇదో కోనవేరుపు ఎంతో ఆశయంతో ఆదర్శం తోని సచివాలయాలని ప్రభుత్వం ఏర్పాటు చేస్తే ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తే ఆదాయానికి నామం పెడుతున్న ప్లానింగ్ సెక్రటరీలు టౌన్ ప్లానింగ్ అధికారులు బిల్డర్లు వేసేఎంగిలి మెతుకులకు ఆశపడుతూ ప్రభుత్వం ఆదాయాన్ని టౌన్ ప్లానింగ్ ద్వారా వచ్చి సొమ్మును పక్కదారి పట్టిస్తున్నారు ఈ విషయం స్థానిక అధికారులకు తలో పాపం తలో కొంచెం విధంగా కొనసాగుతుంది అక్రమ నిర్మాణం జరిగిన తర్వాత విపత్తులు జరిగేటప్పుడు మరియు ఇటువంటి గెడ్డలను పక్కన నిర్మాణం జరిగితే ప్రాణాలతో ఘన నష్టం జరిగే అవకాశాలు ఉన్నప్పటికీ ఇవన్నీ తెలిసి కూడాఅధికారుల నిర్లక్ష్యంతోని అక్రమ ఆదాయానికి ఆశపడుతున్నారని వార్తలు గట్టిగా వినిపిస్తున్నాయి మరిన్ని వార్తలు మీ ముందుకు తీసుకొస్తుంది మీ న్యూస్ త్రిబుల్ త్రి

## రైతు భరోసా అందిన వేళ అన్నదాత ఆనందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతు పాలాభిషేకం

## రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**లింగాల మండలం నివాస్ న్యూస్ జూన్ 18**



రైతులకు అండగా కాంగ్రెస్ ప్రజా పాలన సాగుకు పెట్టుబడిగా రైతు భరోసా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డా చిక్కుడు వంశీకృష్ణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగినేని శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షులు పూజారి వెంకటయ్య ఆధ్వర్యంలో లింగాల మండల కేంద్రంలోని ఏకలవ్య విగ్రహం సమీపంలో రైతులు పంట పండించే ప్రతి ఎకరాకు రైతు భరోసా అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మండల పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు కొత్త నాగేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ కృషితో ఏకకాలంలో రైతు భరోసా అందిస్తున్న సందర్భంగా లింగాల మండల రైతుల తరపున ధన్యవాదములు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుబంధువు, రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతులను అప్పుల పాలు కాకుండా విముక్తి కల్పించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు బరోసాని వారి అకౌంట్లో జమ చేయడం జరిగింది రైతే రాజు లక్ష్య సాధనలో భాగంగా కాంగ్రెస్ ప్రజా పాలనలో వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసింది రైతాంగానికి అండగా నిలిచి వారి సమగ్రాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం చేయూత అందిస్తుంది. కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు, సన్నాలకు 500 బోనస్ తో రైతులకు ఆదుకున్న ప్రభుత్వం ఆధునిక వ్యవసాయ విధానాలపై రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పాటుపడుతూ సాగుకు పెట్టుబడిగా రైతు భరోసా కాంగ్రెస్ ప్రజా పాలనలో వలసలు వాపస్ రైతు భరోసా పెట్టుబడి సహాయంతో ధీమాతో రైతులు ఆనందంగా వ్యవసాయ పనుల్లో ఆనందంగా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నారు రైతాంగానికి అండ కాంగ్రెస్ ప్రభుత్వ ఎజెండా అని మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు చెంచేటి శివ, మండల మహిళా అధ్యక్షురాలు ఇందిరమ్మ, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు ముక్తార్, పట్టణ మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, మండల స్పోక్ పర్సన్ రమణ, దారారం మాజీ సర్పంచ్ మూడవత్ శ్రీశైలం, జైపాల్ రెడ్డి, సత్రం రాజు, సలేశ్వరం, కావేటి తరుణ్, వెంకటేష్ నాయక్, రవి, కురువ శ్రీశైలం, గుత్తి వెంకటయ్య, వెంకటయ్య, నందిని స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ చీఫ్‌కు కేటీఆర్ లీగల్ నోటీసులు

**ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఆరోపణలే ప్రధాన కారణం**




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 18**

తనపై మహేశ్ కుమార్ గౌడ్ చేసిన ఆరోపణలను తీవ్రంగా పరిగణించిన కేటీఆర్ కేసీఆర్, కేటీఆర్ గతంలో ఫోన్లను ట్యాప్ చేశారన్న మహేశ్ కుమార్ గౌడ్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ లీగల్ నోటీసులు పంపారు. రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తనపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపణలు చేశారన్న కారణంతో కేటీఆర్ ఈ నోటీసులు పంపినట్లు తెలుస్తోంది. కొంతకాలంగా తెలంగాణ రాజకీయాల్లో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తీవ్ర దుమారం రేపుతోంది. పలువురు రాజకీయ నాయకులు, అధికారుల పేర్లు ఈ కేసులో వినిపిస్తున్నాయి. ఈరోజు మీడియా సమావేశంలో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ హయాంలో ఫోన్ ట్యాపింగ్ చేసినందుకు కేసీఆర్, కేటీఆర్ సిగ్గుతో తలదించుకోవాలని అన్నారు. చట్ట వ్యతిరేకంగా ఎంతోమంది ఫోన్లను ట్యాప్ చేశారని, సిట్ దర్యాప్తులో 650 మంది కాంగ్రెస్ నాయకుల ఫోన్లను ట్యాప్ చేసినట్లు తెలిసిందని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలోనే కేటీఆర్ లీగల్ నోటీసులు పంపినట్టు తెలుస్తోంది.

# యూకే మాజీ ప్రధానితో భేటీ కానున్న లోకేష్



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 18**

ఏపీ మంత్రి నారా లోకేశ్ జూన్ 18,19 రెండు రోజుల పర్యటన నిమిత్తం ఢిల్లీ వెళ్లనున్నారు. విదేశీ కంపెనీల పెట్టుబడులే లక్ష్యంగా పలు కంపెనీల అధినేతలతో సమావేశం కానున్నారు. బుధవారం ఉదయం ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌తో భేటీ కానున్నారు. అనంతరం కేంద్రమంత్రులు ధర్మేంద్ర ప్రదాన్, చిరాగ్ పాశ్వాన్‌తో సమావేశమై పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. గురువారం బ్రిటన్ మాజీ ప్రధాని టోని బ్లెయిర్‌ని కలవనున్నారు.

# అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తో ఫోన్ లో మాట్లాడిన ప్రధాని మోదీ

**35 నిముషాల పాటు సాగిన ఫోన్ కాల్ సంభాషణ**



**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 18**

భారత్-పాక్ కాల్పుల విరమణలో అమెరికా ఎటువంటి మధ్యవర్తిత్వం లేదని స్పష్టం చేసిన మోదీ

# కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్‌తో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్



**న్యూఢిల్లీ/ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 18**

న్యూఢిల్లీలో భేటీ అయ్యారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు సహకారం అందించాలని కోరారు. తన యువగళం పాదయాత్ర విశేషాల పుస్తకాన్ని కేంద్రమంత్రికి అందజేశారు.

# పంటల మద్దతు ధరలపై చంద్రబాబు సమీక్ష



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 18**

మామిడి, పొగాకు, కోకో పంటల మద్దతు ధరలపై చర్చ అధికారులకు చంద్రబాబు కీలక ఆదేశాలు హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లలో వేగం పెంచండి రైతులకు ఇబ్బందులు లేకుండా పంటలు కొనుగోలు చేయాలి పంటల పర్యవేక్షణకు సాంకేతికతను వినియోగించండి అత్యుత్తమ గ్రేడింగ్ విధానాలు అమలు చేయాలి- చంద్రబాబు

# నేడు, రేపు ఢిల్లీలో పర్యటించనున్న మంత్రి నారా లోకేష్.

**ఢిల్లీలో పలువురు కేంద్రమంత్రులతో భేటీకానున్న లోకేష్**



**ఢిల్లీ/ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 18**

ఉదయం 10.30 గంటలకు ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్?ఖడ్?తో భేటీకానున్న లోకేష్.

ఇవాళ మధ్యాహ్నం 2 గంటలకు కేంద్రమంత్రి చిరాగ్ పాసవాన్?తో మంత్రి లోకేష్ భేటీ.

సాయంత్రం 4.30 గంటలకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్?తో లోకేష్ భేటీ.

సాయంత్రం 5.30 గంటలకు కేంద్రమంత్రి అర్జున్ రామ్ మేఘ్?వాల్?తో లోకేష్ భేటీ. రేపు ఉదయం కేంద్రమంత్రి మన్?సుఖ్ మాండవీయతో లోకేష్ భేటీ. అనంతరం యూకే మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ తో భేటీకానున్న లోకేష్.

# నేడు లండన్ పర్యటనకు కేటీఆర్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 18**

ఇంగ్లండ్ లోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరం ఆధ్వర్యంలో ఈ నెల 20,21 తేదీల్లో జరిగే సదస్సులో పాల్గొననున్న కేటీఆర్ ఫ్రాంటియర్ టెక్నాలజీస్ ఫర్ డెవలప్ మెంట్ ఇన్ ఇండియా" అనే అంశంపై తెలంగాణ అభివృద్ధి కోసం అనుసరించిన విధానాల గురించి ప్రసంగించనున్న కేటీఆర్ బుధవారం రాత్రి బయలుదేరి తిరిగి ఈ నెల 24వ తేదీన హైదరాబాద్ చేరుకోనున్న కేటీఆర్.

# పోలీసుల అదుపులో కొడాలి నాని



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 18**

కోల్‌కతా ఎయిర్ పోర్టులో మాజీ మంత్రి కొడాలి నానిని అదుపులోకి తీసుకున్న ఏపీ పోలీసులు కోల్‌కతా నుంచి కొలంబో వెళ్లేందుకు నాని ప్రయత్నం ఇప్పటికే లుక్ అవుట్ నోటీసులు జారీ చేయడంతో నానిని అడ్డుకున్న ఇమ్మిగ్రేషన్ అధికారులు.

# స్థానిక ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్ల పెంపునకు సుముఖం.

**ఆ దిశగా కృషి జరుగుతోంది హైకోర్టుకు తెలపనున్న రాష్ట్రం**

**అఫిడవిట్ సమర్పణకు సన్నాహాలు**

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 18**




హైదరాబాద్, జూన్ 18 స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను అమలు చేయడానికి ఇంతవరకు జరిగిన కృషిని వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టులో అఫిడవిట్‌ను దాఖలు చేసేందుకు సిద్ధమవుతోంది. బీసీ రిజర్వేషన్లను ఖరారు చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలు వెళ్లాలంటూ దాఖలైన పిటిషన్లపై వైఖరిని తెలియజేస్తూ మూడు నెలల్లో అఫిడవిట్‌ను సమర్పించాలని గత ఏడాది సెప్టెంబర్‌లోనే హైకోర్టు ఆదేశించింది. దాంతో రిజర్వేషన్ల కల్పనకు సంబంధించి ఇంతవరకు చేసిన ప్రయత్నాలను వివరిస్తూ ప్రమాణ పత్రాన్ని అందజేయనుంది. బీసీల రిజర్వేషన్ల పెంపుదలపై సుముఖంగా ఉన్నట్టు తెలపనుంది. బీసీల లెక్కలను తేల్చేందుకు చేపట్టిన కులసర్వే, అందులో తేలిన కులాల వివరాలు, బీసీ రిజర్వేషన్లను పెంచేందుకు డెడికేటెడ్ కమిషన్‌ను నియమించడం, అది ఇచ్చిన నివేదిక ఆధారంగా శాసనసభలో బిల్లులను పెట్టి ఆమోదించడం, ఆ బిల్లును రాష్ట్రపతి ఆమోదానికి పంపడం తదితర విషయాలను వివరించనుంది. ప్రస్తుతం స్థానిక సంస్థల్లో ఉన్న రిజర్వేషన్ల పరిస్థితిని కూడా ప్రస్తావించనుంది. ఎస్సీలు, ఎస్టీలకు వారి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఉండగా, బీసీలకు సుమారు 23శాతం అమలవుతున్నాయి. అందువల్ల బీసీలకు రిజర్వేషన్లను పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని ఆమోదించాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తోంది. ఆమోదించడంలో కేంద్రం జాప్యం చేసినా, అసలు దానిని పరిగణలోకి తీసుకోకున్నా.. కోర్టులో వచ్చే నిర్ణయాన్నే అనుసరించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 50 శాతానికి మించి మొత్తం రిజర్వేషన్లు ఉండకూడదన్న అంశాన్ని ఉద్ఘాటిస్తే గత ఎన్నికల్లో అమలైన బీసీ రిజర్వేషన్ల ప్రకారమే ముందుకెళ్లాల్సి ఉంటుంది. అలాంటప్పుడు ఎన్నికల్లో మాట ఇచ్చినందున పార్టీ పరంగా 42శాతం రిజర్వేషన్లను ఇచ్చేందుకు సిద్ధమవుతోంది.

# కేదార్నాథ్ యాత్రలో విషాదం లోయలో పడి ఇద్దరు మృతి ముగ్గురికి సీరియస్!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 18**



ఉత్తరాఖండ్లోని కేదార్నాథ్ నుండి మరో షాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. తీర్థయాత్రకు వెళుతున్న కొందరు కేదార్నాథ్ మార్గంలో ప్రమాదంలో చిక్కుకున్నారు. గౌరికుండ్-రాంబాడ మధ్య ఉన్న జంగిల్ చట్టిలోని స్తంభం నంబర్ 153 సమీపంలోని కొండపై నుండి కొంతమంది లోయలో పడిపోయారు. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మరణించగా, మరో ముగ్గురు వ్యక్తులు గాయపడినట్లు చెబుతున్నారు. దీంతో పాటు, ఒక వ్యక్తి తప్పిపోయినట్లు సమాచారం. అతని కోసం అధికారులుగాలింపు చర్యలు చేపడుతున్నారు. ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే, డి డి ఆర్ ఎఫ్ ను సంఘటన స్థలానికి పంపినట్లు ఉన్నతాధికారులు తెలిపారు. ఈ సంఘటన బుధవారం(జూన్ 18) తెల్లవారుజామున 12.30 గంటల ప్రాంతంలో జరిగింది. కేదార్నాథ్ తీర్థయాత్రకు వెళ్తున్న కొంతమంది జంగిల్ చట్టిలోని స్తంభం నంబర్ 153 సమీపంలోని లోయలో పడిపోయారు. ఈ సంఘటన గురించి సమాచారం అందుకున్న డిడిఆర్ఎఫ్ బృందం జంగిల్ చట్టి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వెంటనే సహాయక చర్యలు ప్రారంభించారు. ఇప్పటివరకు గుర్తు తెలియని ఇద్దరు మృతులు చనిపోయినట్లు పోలీసులు తెలిపారు. గాయపడిన వ్యక్తినిరక్షించి కంది ద్వారా గౌరికుండ్కు తరలించారు. తప్పిపోయిన వ్యక్తిని, గాయపడిన వారిని లోయ నుండిబయటకు తీయడానికి రెస్క్యూ బృందం ప్రయత్నాలు ముమ్మరం చేసింది.జూన్ 15వ తేదీ ఆదివారం నాడు కూడా యాత్రికులకు ఒక ప్రమాదం జరిగింది. భారీ వర్షం కారణంగా అకస్మాత్తుగా వర్షపు కాలువలోకి శిథిలాలు వచ్చి పడటంతో ఒక యాత్రికుడు మరణించగా, ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. దీని కారణంగా కొంతమంది శిథిలాల కింద చిక్కుకున్నారు. వరద ధాటికి కొండచరియలు విరిగిపడి దారిలోకి వచ్చాయి. దీని కారణంగా నడక మార్గం మూసివేశారు. దీని కారణంగా సోన్‌ప్రయాగ్ దాటి కేదార్నాథ్కు నడక ప్రయాణాన్ని అధికారులు నిషేధించారు. అయితే, జూన్ 17న, రోడ్డు క్లియర్ చేయడంతో యాత్ర తిరిగి ప్రారంభమైంది. ఇప్పుడు కొండపై నుండి లోయలోకి పడిపోవడంతో ఇద్దరు మరణించగా, ముగ్గురు గాయపడ్డారు. మరోవైపు, ఉత్తరాఖండ్లోని కేదార్నాథ్ వాతావరణ శాఖ వర్ష హెచ్చరిక జారీ చేసింది. తీర్థయాత్రకు వెళ్లే ప్రజలు వర్షం కారణంగా సమస్యలను ఎదుర్కొంటున్నారు. అటువంటి పరిస్థితిలో, ప్రయాణికులు వాతావరణ సూచన ప్రకారం ప్రయాణించాలని స్థానిక అధికారులు విజ్ఞప్తి చేసింది.

# ఇండ్లు' లేకున్నా 'ఇంటి నెంబర్' లు అమ్మబడును.

**మునిసిపల్ రెవెన్యూ మరియు టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకోవడానికి సామాజిక కార్యకర్త ఎం శ్రీధర్ సిడిఎంఎకు ఫిర్యాదు చేశారు.!! ఇళ్ళు లేనప్పటికీ తప్పుడు పత్రాలపై ఇంటి సంఖ్యలను ఇవ్వడం ద్వారా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారు.!!! సంగారెడ్డి మున్సిపాలిటీ నిర్వాకం!**






సంగారెడ్డి, జూన్ 18,నివాస్ న్యూస్.....తప్పుడు పత్రాలకు ఆధారం చేసుకొని ఇండ్ల నిర్మాణాలు లేకున్నా 'ఇంటి నెంబర్ ల' అనుమతులు జారీ చేస్తూ, 'ఇంటి నెంబర్' లు అమ్ముకొంటున్నారని గత కొన్ని వరాల నుండి సంగారెడ్డి మున్సిపాలిటీ కార్యాలయం పై విమర్శలు కొనసాగుతూనే వున్నాయి. అక్రమ నిర్మాణాలను ప్రోత్స హిస్తున్న రెవిన్యూ, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారుల పై చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త ఎం. శ్రీధర్ సి డి ఎం ఏ కి ఫిర్యాదు చేసారు. సంగారెడ్డి పట్టణం లో తప్పుడు పత్రాలు సృష్టించి మోస పూరీతంగా మున్సిపల్ కార్యాలయం నుండి ఇండ్లు లేకున్నా ఇంటి నెంబర్ లు పొందుతున్నారని, ప్రభుత్వ భూముల్లో అనుమతులు ఇస్తున్న సంగారెడ్డి మున్సిపల్ కార్యాలయం రెవిన్యూ మరియు, టౌన్ ప్లానింగ్ అధికారుల కీలకమైన పాత్ర పోషిస్తున్నారని సర్వత్రా విమర్శలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇటీవల కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు సంగారెడ్డి పట్టణం లోని సర్వే నెంబర్ 374 లో తప్పుడు పత్రాలతో మున్సిపల్ కార్యాలయం నుండి ఇండ్లు లేకున్నా ఉన్నట్లు ఇంటి నెంబర్ లు, వాటిపై అనుమతులు పొంది ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణం చేస్తున్నారని మున్సిపల్ రెవిన్యూ టౌన్ ప్లానింగ్ అధికారులు ఇండ్ల అనుమతి పత్రాల పై కనీస క్షేత్ర స్థాయి పరిశీలన చేయకుండా అనుమతులు ఇస్తున్నారని పిర్యాదు దారుడు ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ రెవిన్యూ టౌన్ ప్లానింగ్ అధికారుల విధుల నిర్లక్ష్యం కారణంగా కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తుల ఆక్రమణకు గురి అవుతున్నాయనే విషయం సంగారెడ్డి పట్టణ ప్రజలకు విదితమే. సంగారెడ్డి మున్సిపల్ అధికారులు సర్వే నెంబర్ 374 లో తప్పుడు పత్రాలకు ఇంటి నెంబర్లు జారీ చేసిన విషయం పట్ల విచారణ చేసి ప్రభుత్వ భూముల ఆక్రమణ కు పాల్పడ్డ వారి పై చర్యలు తీసుకోవాలని కోరుతూ సామాజిక కార్యకర్త ఎం. శ్రీధర్ తెలంగాణ మున్సిపల్ పరిపాలన కమిషనర్, డైరెక్టర్( సి డి ఎం ఏ ) హైదరాబాద్ కార్యాలయం లో ఫిర్యాదు చేసారు.

# రైస్ కార్డుదారులకు ఈ.కె.వై.సి తప్పనిసరి

## - డిప్యూటీ తాసిల్దార్ (సివిల్ సప్లై) రాజమహేంద్రవరం రూరల్ కేఎస్ ప్రభాకర్

రాజమహేంద్రవరంజిల్లా, నివాస్ న్యూస్ ప్రతినిధి జూన్ 18, రైస్ కార్డుదారులందరూ ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని డిప్యూటీ తాసిల్దార్ (సివిల్ సప్లై) రాజమహేంద్రవరం రూరల్ కె.ఎస్ ప్రభాకర్ జిల్లా పౌరసరఫరాల అధికారి ఉత్తర్వుల మేరకు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల ప్రకారం రేషన్ కార్డునందు వున్న కుటుంబ సభ్యులందరు ఈ నెల 30 లోపులో ఈ.కె.వై.సి పెండింగ్ క్లియర్ చేసుకోవాలని, రైస్ కార్డు లో ఈ.కె.వై.సి పెండింగ్ వున్న వారు మీ మీ సమీపంలో వున్న రేషన్ షాప్, సచివాలయం కి వెళ్లి పెండింగ్ వున్న ఈ.కె.వై.సి లను కంప్లీట్ చేసుకోవాలన్నారు. ఈకేవైసీ చేయించుకోని వారు ప్రభుత్వం వారు మంజూరు చేయు స్మార్ట్ కార్డ్స్ సమయంలో మీ ఫ్యామిలీ మెంబెర్స్ అందరు కార్డులో రాకుండా ఆగిపోతారన్నారు. కొంతమంది చిన్నపిల్లలు ఆధార్లు అప్డేట్ చేయించుకోకపోవడం కారణంగా ఈ.కె.వై.సి అవ్వడం లేదు కాబట్టి మీ సమీపంలో గల ఆధార్ సెంటర్ లకు వెళ్లి మీ మీ ఆధార్ లు అప్డేట్ చేయించుకుని వెంటనే ఈ.కె.వై.సి చేయించుకోవాలని తగు సూచనలు చేశారు. గత 4 నెలలుగా చెబుతున్న కొంతమంది అశ్రద్ధతో ఈ.కె.వై.సి చేయించుకోవడం లేదన్నారు. పెండింగ్ ఈ.కె.వై.సి చేయించుకోవడానికి ప్రభుత్వం వారు చివర తేది 30 తో గడువు ముగుస్తుందని, తర్వాత గడువు తేది పెంచరని తెలియజేశారు. మనమిత్ర 9552300009 నంబర్ ద్వారా మీయొక్క ఫోన్ లోనే ఈకేవైసీ స్థితి తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. ఐదు సంవత్సరాలు వచ్చిన చిన్నారులకు ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు.

గమనిక ....: గతంలో మీ కుటుంబంలో వారందరు పెండింగ్ ఈ.కె.వై.సి పూర్తిగా చేసుకున్నవాళ్లకి అవసరం లేదు.

# రాజమహేంద్రవరం సెంటర్ జైలు నుంచి జీవిత ఖైదీలకు విడుదల



రాజమహేంద్రవరంజిల్లా : నివాస్ న్యూస్ ప్రతినిధి జూన్ 18, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో శిక్ష అనుభవిస్తున్న ఇద్దరు జీవిత ఖైదీలను మంగళవారం విడుదల చేశారు. ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. నెం.71 (తేది: 17-04-2025), జి.ఓ. నెం.97 (తేది: 18-06-2025) ప్రకారం ప్రత్యేక రిమిషన్ అమలులోకి తీసుకువచ్చారు. ఈ మేరకు ఖైదీ నెం.826 కొనేటి సత్తిబాబు (అప్పారావు కుమారుడు), ఖైదీ నెం.2547 గజ్జవరపు మురళీకృష్ణ అలియాస్ మురళి అలియాస్ కృష్ణ (ప్రసాద్ కుమారుడు)లను విడుదల చేసినట్లు కేంద్ర కారాగారం పర్యవేక్షణాధికారి ఎస్.రాహుల్ తెలిపారు. విడుదలకు ముందు ఖైదీలకు ప్రభుత్వ నిబంధనలు వివరించినట్లు తెలిపారు. తదితరంగా, వారు సంబంధిత ప్రొఫార్మాలో వ్యక్తిగత బాండ్లు, హామీలను సమర్పించిన తర్వాతే విడుదల చేశామని స్పష్టం చేశారు. ఈ ప్రకటన ప్రజల అవగాహన కోసం జారీ చేసినట్లు అధికారులు వెల్లడించారు.

# తెలుగుదేశం పార్టీకే మా జీవితం అంకితం.

### దేవుడు కార్యక్రమం అని పిలిచి బిజెపి కండువాలు వేయడం ఎంతవరకు న్యాయం. ఆవేదన వ్యక్తం చేసిన గాదెలపాలెం టిడిపి కార్యకర్తలు



రాజమహేంద్రవరం జిల్లా: గోకవరం,నివాస్ న్యూస్ ప్రతినిధి జూన్ 18, బడుగు బలహీన వర్గాలకు కూడు గూడు నీడ ఇచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అటువంటి పార్టీని ఎట్టి పరిస్థితులను వదులు కోలేమని గాదెలపాలెం టిడిపి కార్యకర్తలు తమ ఆవేదన వెళ్ళబు చ్చారు . సోమవారం రోజున మాకుదేవుడు కార్యక్రమం అని పిలిచి బిజెపి కండువాలు కప్పడం ఎంతవరకు సమంజసమని టిడిపి కార్యకర్తలు వాపోయారు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా టిడిపి తోనే మా జీవితమని,దేవుడు కార్యక్రమం అంటే వెళ్ళామే తప్ప రాజకీయ కండువాలు మారుస్తారని తెలియదని టిడిపి కార్యకర్తలు కండేపల్లి నాగమణి,పీత నాగ తులసి, పీత రాంబాబు,పీత పద్మ, ఓశెట్టి దుర్గారావు, పీత అప్పలకొండ ,పీత సత్య సునీత తమ ఆశ్చర్యాన్ని వ్యక్తం చేయడం జరిగింది.


# సింగయ్య మృతికి జగన్ కాన్వారుకు సంబంధం లేదు

గుంటూరు : నివాస్ న్యూస్ ప్రతినిధి అనుమతి లేకుండా, ఆంక్షలు ఉల్లంఘించి ప్రదర్శనలు చేసిన వైసిపి నేతలపై చట్టపరమైన చర్యలు ఉంటాయని ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠి, గుంటూరు జిల్లా ఎస్పి సతీష్‌కుమార్ చెప్పారు. గుంటూరులోని జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం వారు మీడియాతో మాట్లాడారు. మాజీ సిఎం వైఎస్ జగన్ సత్తెనపల్లి పర్యటనకు వెళ్తుండగా ఏటుకూరు వద్ద ఒక టాటా సఫారీ వాహనం కాన్వారును అనుసరిస్తూ చీలి సింగయ్య అనే వ్యక్తిని ఢకొెెదన్నారు. దీంతో అతను గాయపడి ఫుట్‌ఫాత్ పై పడి ఉండగా పోలీసులు 108 వాహనంలో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారని, చికిత్స పొందుతుండగానే ఆయన మృతి చెందాడని తెలిపారు. కాన్వారు వెళ్తున్నపుడు జనంలో నుండి పూలు చల్లడానికి ముందుకు వచ్చి వెంగళాయపాలేనికి చెందిన చీలి సింగయ్య అనే వ్యక్తి కింద పడిపోగా, కాన్వారుకి 50 మీటర్ల ముందు వెళ్తున్న వాహనం అతని భుజంపై వెళ్లగా అతను తీవ్రంగా గాయపడ్డాడని, కొంతసేపు ఎవ్వరూ పట్టించుకోలేదని చెప్పారు. సింగయ్యను కానిస్టేబుల్ రాజశేఖర్, మరొకరు కలిసి ఆస్పత్రికి తరలించారన్నారు. సింగయ్య మృతికి జగన్ కాన్వారు కారణం కాదన్నారు. సత్తెనపల్లి పర్యటనకు వెళ్లేందుకు కాన్వారుతో పాటు మూడు వాహనాలకే అనుమతులు ఇచ్చామని, కానీ సుమారు 30-35 వాహనాలు కూడా కాన్వారులో వచ్చాయని చెప్పారు.

# ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టు నేతలు హతం....

## ఎన్కౌంటర్ లో మృతుల్లో AOB స్పెషల్ జోన్ కార్యదర్శి 'ఉదయం', మహిళా కమాండర్ 'భారతి'





రంపచోడవరం, నివాస్ న్యూస్ ప్రతినిధి జూన్ 18: దేవీపట్నం మండల పరిధిలోని కొండమొగలులో మావోయిస్టులకు, గ్రేహౌండ్స్ పోలీసులకు మధ్య మంగళవారం ఉదయం తీవ్ర ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఈ ఘటనలో AOB స్పెషల్ జోన్ కమిటీ కార్యదర్శి ఉదయం (ప్రముఖ మావోయిస్టు నేత), మహిళా నాయకురాలు భారతి అలియాస్ అరుణ, మరో వ్యక్తి ఎస్.ఎం.వి మృతిచెందినట్టు సమాచారం. అధికారికంగా వచ్చిన వివరాల ప్రకారం గ్రేహౌండ్స్ బలగాలు మావోయిస్టుల కదలికలపై అనుసంధాన సమాచారంతో అడవిలో సోదాలు నిర్వహించాయి. ఈ క్రమంలో నక్సలైట్‌లు కాల్పులకు దిగగా, పోలీసులు ప్రత్యుత్తరంగా కాల్పులు జరిపారు. ఈ ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టు నేతలు హతమయ్యారు. సంఘటనా స్థలంలో మృతదేహాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు.. ముగ్గురిని గుర్తించారు. వారితో పాటు మూడు ఏకే-47 తుపాకులు, ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై అధికారులు పూర్తి సమాచారం సేకరిస్తున్నారు. ఎన్‌కౌంటర్ ప్రాంతం వద్ద గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. మావోయిస్టుల ప్రధాన నేతల మృతి నేపథ్యంలో AOB జోన్ లో ఉత్కంఠ పరిస్థితి నెలకొంది.

# మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి.

## సహకార సంఘాల బలోపేతం చేయడమే తన లక్ష్యం

### సహకార సంఘాల్లో ఎలాంటి అవకతవకలను జరగకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ



రాజమహేంద్రవరం జిల్లా: రాజానగరంనివాస్ న్యూస్ ప్రతినిధి జూన్ 18, మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తోందని అదేవిధంగా సహకార సంఘాల బలోపేతం చేయడమే తన లక్ష్యమని అందుకు అధికారులు సహకరించాలని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ తెలిపారు. బుధవారం మత్స్య శాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మత్స్యకారులు వినియోగించుకునేలా తోడ్పాటు అందించాలని కోరారు. సహకార సంఘాల్లో ఎలాంటి అవకతవకలను జరగకుండా చూడాలని తెలిపారు. ఈ సమావేశం లో జిల్లా మత్స్య శాఖ అధికారి నిర్మలా కుమారి ఇతర అధికారులు పాల్గొన్నారు

# 21వ తేదీన వైఎస్ఆర్సిపిఇన్చార్జ్ చినిమిల్లివెంకటరాయుడు ప్రమాణస్వీకారం




భీమవరం: జూన్ 18: నివాస్ న్యూస్ ప్రతినిధి భీమవరం నరసయ్య అగ్రహారంలో వైఎస్సార్ సీపీ భీమవరం నియోజవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు పార్టీ భీమవరం ఇన్ ఛార్జ్ చినిమిల్లి వెంకటరాయుడు తెలిపారు. బుధవారం రాయలంలో వారి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి ఎమ్మెల్సీ, పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్ బొత్స సత్యనారాయణ, 6 నియోజక వర్గాల ఇన్ ఛార్జ్ లు, జిల్లా నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. ప్రతి కార్యకర్తను కలుపుకుని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, భీమవరం నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ పార్టీ అభివృద్ధికి శక్తివంచనతో చిత్తశు ద్ధితో పని చేస్తానని అన్నారు. 21న భీమవరం కోడవల్లి రోడ్ లోని కేఎస్ రాజు ఫంక్షన్ హాల్లో ఉదయం 10 గంటలకు భీమవరం నియోజవర్గ విస్తృతస్థాయి సమావేశం తోపాటు ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. పార్లమెంట్ ఇన్ ఛార్జ్ గూడూరి ఉమాబాల, పట్టణ అధ్యక్షుడు గాదిరాజు రామరాజు, కామన నాగేశ్వరరావు, మేడిద జాన్సన్ మాట్లాడుతూ పార్టీ బలోపేతమే లక్ష్యంగా ఇన్ ఛార్జ్ లతో కలసి పని చేస్తామని అన్నారు. విలేకరుల సమావేశంలో ఏఎస్ రాజు, కోడె యుగంధర్ భీమవరం మండల కన్వీనర్ జల్లా కొండయ్య, వీరవాసరం మండల కన్వీనర్ చవ్వాకుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర అధికారులకు పదోన్నతులు తెలంగాణ బీసీ ఐపీఎస్‌లకు పదోన్నతి లేదు..!

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 18



తెలంగాణ బీసీలకు మొండి చేయి!"

"తెలంగాణ కోసం పనిచేసిన బీసీ ఐపీఎస్‌లకు అసలు న్యాయం ఎందుకు జరగలేదు?"

"ప్రజాపాలన అంటే మాటకాదు - బీసీలకు హక్కు రావాలి!"

"రేవంత్ పాలనపై ఉన్న ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టాలంటే బీసీలకు తక్షణమే పదోన్నతులు ఇవ్వాలి"

తెలంగాణ రాష్ట్రంలోని బీసీ ఐపీఎస్ అధికారులపై పదోన్నతుల విషయంలో ప్రభుత్వం మొండి వైఖరి అనుసరిస్తోంది.

తెలంగాణ ఉద్యమంలో భాగస్వాములుగా పని చేసిన స్థానిక అధికారులకే పదవులు దూరం కావడం తీవ్రమైన విరోధాభాసం.

పదవులకు అర్హత ఉన్న బీసీ అధికారులను వారి సామాజిక వర్గం పేరుతో నిర్లక్ష్యం చేయడం దుర్మార్గం.

ప్రభుత్వం తక్షణ నిర్ణయం తీసుకుని పదోన్నతుల విషయంలో న్యాయం చేయకపోతే ప్రజా విశ్వాసం సంకటంలో పడుతుంది.

తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు పదోన్నతులు పొందిన బీసీ ఐపీఎస్‌ల సంఖ్య వందలలో కాదు - వేళ్ళ మీద లెక్కపట్టదగినంతే.

ప్రజా ధర్మ పార్టీ అధ్యక్షుడు చుంచు కుమార్ బీసీలకు న్యాయం కోసం ప్రాథమికంగా పోరాడుతున్న నాయకుడిగా నిలుస్తున్నారు.

ఇది కేవలం పదోన్నతి డిమాండ్ మాత్రమే కాదు తెలంగాణ బీసీల ఆత్మగౌరవ పోరాటానికి అంకురార్పణ. "తెలంగాణను సాధించడానికి మేం ఇచ్చిన త్యాగాలే ఎక్కువ. కానీ, ఇప్పుడు పదవుల విషయంలో మేం వెనుకబడతామా?" అనే ఆవేదన బీసీ ఐపీఎస్ అధికారుల హృదయాల్లో మారుమ్రోగుతోంది. ఈ పరిస్థితికి ముగింపు పలకాల్సిన బాధ్యత ఇప్పుడు ప్రజాపాలన ప్రభుత్వానిదే. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ఈ చరిత్రాత్మక అవకాశాన్ని వదలకుండా, బీసీ అధికారులకు తక్షణంగా పదోన్నతులు కల్పించి నిజమైన సమానతకు నాంది పలకాలని ప్రజాధర్మ పార్టీ స్పష్టంగా డిమాండ్ చేస్తోంది.

# శ్రీశ్రీశ్రీ పైడిమాంబ అమ్మవారు ఘనంగా మహోత్స వాలు







విశాఖ జిల్లా నివాస్ న్యూస్ జూన్ 18 ఈసందర్భంగా ఈరోజు అనేకమంది భక్తులు దర్శనం చేసుకుని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు అమ్మవారి ఆశీర్వచనములు ప్రతి ఒక్కరిపై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ ఈరోజు పండగలో గ్రామం తరపున గ్రామ పెద్దలు గ్రామ సభ్యులు గ్రామ ప్రజలు అయినా మురళి రమణ సూరిబాబు శంకర్ రాము, రామకృష్ణ నూకరాజు జగదీష్ కుమార్ తాలూకా ఎస్ పి ఎం యూత్ కుర్రవాళ్ళు బాలు శ్యామ్ వారి యొక్క తొలి రోజు రాత్రి పెట్టిన, భక్తి పాటలతో భజన కార్యక్రమం గ్రామ ప్రజలు ఎంతో సంతోషపడ్డారు మరియు ఈ రోజు అమ్మవారికి అనేక రకాల కార్యక్రమాలతో పండగను ఎంతో గొప్పగా అందరూ ఆనందపడే విధముగా అమ్మవారి కృపకు పాత్రులయ్యారు పూజారి గారు పిల్లి చంద్రశేఖర్ సతీమణి పిల్లి నాగమణి మరియు అర్చకులు పూలకందం శ్రీనివాస్ శర్మ ఇతర గ్రామ సభ్యులతో పండగ అంగరంగ వైభవంగా చేశారు

# కొత్త రైతులకూ 'భరోసా'!

### జూన్ 5లోపు రిజిస్ట్రేషన్ అయి ఉంటే చాలు

### ఏఈవోలకు ధ్రువపత్రాలు ఇస్తే పోర్టల్‌లో నమోదు

### ఈ నెల 20వ తేదీ వరకు గడువు మూడు ఎకరాల వరకు రైతుభరోసా జమ!

హైదరాబాద్, నివాస్ న్యూస్ జూన్ 18



కొత్తగా భూమి యాజమాన్య హక్కులు పొందిన రైతులకు కూడా రైతు భరోసా పథకం వర్తింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు క్షేత్రస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అయితే ఈ నెల 5ను కటాఫ్ తేదీగా పెట్టారు. అంటే ఈనెల 5లోపు క్రయవిక్రయాలు, మ్యుటేషన్ జరిగి, యాజమాన్య హక్కులు పొందిన రైతులకు రైతు భరోసాను వర్తింపజేయాలని నిర్ణయించారు. ఈ వానాకాలం (2025-26) సీజన్‌కు వచ్చేసరికి పాత రైతులతో పాటు కొత్త రైతులకు కూడా రైతు భరోసాను ఎలాంటి పరిమితులు విధించకుండా అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు జిల్లా వ్యవసాయశాఖ అధికారులకు మార్గదర్శకాలు జారీ చేసింది. భూభారతి(ధరణి) పోర్టల్ ప్రకారం... రిజిస్ట్రేషన్ ఎవరి పేరుమీద ఉంటే వారికి రైతు భరోసా చెల్లించాలని, యాజమాన్య హక్కులు పొందిన రైతుల వివరాలను రైతు భరోసా పోర్టల్‌లో నమోదు చేయాలని పేర్కొన్నారు. అయితే 2023-24లో 6,32,898 వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లు జరిగాయి. 2024-25లో 5,87,313 భూముల రిజిస్ట్రేషన్లు జరిగాయి. వీటిలో కొందరు రైతులు రైతు భరోసా పథకంలోకి వచ్చారు. మరికొందరు రైతులను పథకంలో చేర్చలేదు. ఇప్పుడు వారందరికీ అవకాశం కల్పించారు. కాగా రాష్ట్రవ్యాప్తంగా ఏఈవోలు (వ్యవసాయ విస్తరణాధికారులు) రైతు భరోసా లబ్ధిదారుల నమోదు ప్రక్రియను చేపడుతున్నారు. సీసీఎల్ఏ నుంచి వచ్చిన డేటా ఆధారంగా రైతుల నుంచి ధ్రువపత్రాలు సేకరించాలని ఆదేశాలు జారీ చేశారు. పట్టాదారు, బ్యాంకు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్సు కాపీలను ఏఈవోలకు ఇస్తే... వారు రైతు భరోసా పోర్టల్‌లో రైతుల వివరాలు నమోదు చేస్తారు. ఈ వివరాల నమోదుకు ఈ నెల 20 వరకు గడువు ఇచ్చారు. అంటే మూడు రోజుల సమయం ఉంది. ఈ మూడు రోజుల్లో కొత్త రైతుల వివరాలు నమోదు చేస్తే వాళ్లు లబ్ధిదారుల జాబితాలోకి వస్తారు.

3 ఎకరాల వరకు రైతుభరోసా జమ!

రైతుల ఖాతాలకు 1,552 కోట్లు బదిలీ

2 రోజుల్లో రూ.3,902 కోట్ల నగదు

హైదరాబాద్, జూన్ 18 మూడెకరాల్లోపు వ్యవసాయ భూమి గల రైతులకు వారి ఖాతాల్లో రైతు భరోసా జమ చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా మూడెకరాల భూమి గల రైతులు 10.45 లక్షల మందికి 25.86 లక్షల ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. ఎకరానికి రూ.6,000 చొప్పున 10.45 లక్షల మంది రైతులకు రూ. 1,552 కోట్ల నగదు బదిలీ చేశారు. తొలి రోజు సోమవారం రెండెకరాల్లోపు భూమి గల 41.25 లక్షల మంది రైతులకు 39.16 లక్షల ఎకరాలకు రూ.2,350 కోట్ల నగదును సర్కారు బదిలీ చేసింది.

రెండు రోజుల్లో (16,17 తేదీల్లో)నే రాష్ట్ర ప్రభుత్వం 51.70 లక్షల మంది రైతులకు రైతు భరోసా కింద రూ.3,902 కోట్ల నగదును బదిలీ చేసింది. ఎటువంటి పరిమితుల్లేకుండా రైతులందరికీ రైతు భరోసా చెల్లిస్తామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ప్రభుత్వ పెట్టుబడి సాయాన్ని రైతులు వానాకాలం పంటల సాగుకు వినియోగించుకోవాలని సూచించారు. సుమారు 1.50 కోట్ల ఎకరాల భూమికి ప్రస్తుత సీజన్‌లో రైతు భరోసా ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే.

# యావత్ ప్రపంచానికే 'యోగా'ను నేర్పిన విశ్వగురువు భారతదేశం

**భారత భూమే "యోగ భూమీ**

**సామాజిక సామరస్యానికి గొప్ప ఉపకరణం "యోగా"**

**"నవజీవనయోగం.."యోగ నాదం" !కు వేదికైన ఎ ఎన్ యు**

**"ముఖ్య అతిథిగా పాల్గొన్న గుంటూరు జిల్లా కలెక్టర్ జి నాగలక్ష్మి ఐ ఎ ఎస్"**

నాగార్జున వర్సిటీ నివాస్ న్యూస్ ప్రతినిధి (జూన్18): మానవాళికి మానసిక, శారీరక సౌభాగ్యాన్ని ప్రసాదించే శక్తివంతమైన యోగ మార్గం "యోగా". సామాజిక సామరస్యానికి గొప్ప ఉపకరణం "యోగా". మానవ మనఃతాపాన్ని తగ్గించడంలో , మనసుకు ప్రశాంతతను కలిగించడంలో "యోగా"దే అగ్రస్థానం. భారత భూమే "యోగ భూమి!" యావత్ ప్రపంచానికే 'యోగా' ను నేర్పిన విశ్వగురువు భారతదేశం"!. సామాజిక సామరస్యానికి గొప్ప ఉపకరణం "యోగా".. అందుకే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతదేశవ్యాప్తంగా ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ పిలుపుమేరకు యావత్ భారతదేశం "యోగా" పై దృష్టి సారించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా "యోగాంధ్ర 20 25 కార్యక్రమం ను చేపడుతున్నారు. ఇందులో భాగంగా బుధవారం గుంటూరు జిల్లా యంత్రాంగం సమిష్టి కృషితో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వేదికగా వేలాదిమంది విద్యార్థినీ విద్యార్థులతో, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందితో యోగాంధ్ర 2025 కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమములో ముఖ్యఅతిథిగా ఐఏఎస్ అధికారిణి గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి పాల్గొన్నారు. గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ భార్గవ తేజ,రాష్ట్రఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య కె మధుమూర్తి,కృష్ణ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య కె రామ్ జీ,ఎ ఎన్ యు తాత్కాలిక ఉపకులపతి కె గంగాధర రావు తదితరులు అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భముగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐ ఎ ఎస్ అధికారిణి గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఆమె మాట్లాడుతూ జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర2025 వేడుకలను జిల్లాలో అత్యంత ఘనంగా నిర్వహించడానికి జిల్లా యంత్రాంగం, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడమైనదని అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం ను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. యోగా పై అవగాహన కల్పించడానికి నిర్వహించు కార్యక్రమాలలో మాస్టర్ ట్రైనర్ లను గుర్తించి వారికి శిక్షణ ఇచ్చి, వారి ద్వారా సచివాలయ పరిధిలోని వారికి రిజిస్ట్రేషన్ చేసి వారి ద్వారా మూడు దశలలో శిక్షణ ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఇది ఒక్క రోజులో చేసి వెళ్లే కార్యక్రమం కాదని, ఒక అలవాటుగా చేసుకుని నిరంతరం అభ్యసించేలా చేస్తున్నామన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం నాడు జిల్లా వ్యాప్తంగా ఐదువేల ప్రాంతాలలో 5000 మందితో కార్యక్రమం చేయబోతున్నామని అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరిలో శారీరక, మానసిక ఆరోగ్యం, భావోద్వేగ సమతుల్యత తోపాటు ఆధ్యాత్మిక వృద్ధిని పెంపొందించే సమగ్ర వ్యవస్థగా యోగా దోహదపడుతుందన్నారు. జీవితంలోని ఒత్తిళ్లను ఎదుర్కోవడానికి సమర్థవంతమైన సాధనముగా యోగ ఆసనాలు ప్రయోజనకరముగా ఉంటాయని తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్కరు యోగా చేయడం ఒక అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య కొత్త మధుమూర్తి మాట్లాడుతూ ప్రపంచ శాంతిని కాపాడటానికి యోగా ఒక సన్మార్గమని యోగా మన దినచర్యలో భాగంగా చేపట్టాలని సూచించారు. యోగాతో పరిపూర్ణమైన మానవులుగా తయారవుతారని ప్రపంచానికి ఒక సంకేతాన్ని పంపించాలని కోరారు. శారీరక దారుఢ్యం తో పాటు, మానసిక ఉత్తేజాన్ని అందించుటలో యోగా దోహదపడుతుందని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యం పొందాలంటే వ్యాయామం, యోగా, నడక వంటి వాటికి ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. ఎ ఎన్ యు తాత్కాలిక ఉపకులపతి ఆచార్య కె. గంగాధరరావు మాట్లాడుతూ ఆధునిక జీవితంలో ఒత్తిడి అంతర్లీనంగా దాగి ఉందని, యోగాతో ఒత్తిడినీ తగ్గించుకొని సంతృప్తికరమైన జీవితాన్ని గడపవచ్చని తెలిపారు. యోగా వేడుకలకు హాజరైన విద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, పరిశోధకులకు, ఆయా కళాశాలల యాజమాన్యాలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. వర్సిటీ యోగ శిక్షకురాలు ఏ. రాధిక ఆధ్వర్యంలో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది యోగాసనాలు చేపట్టారు. అనంతరం యోగా ప్రతిజ్ఞతో పాటు, దేశాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చడానికి దృఢ నిర్ణయం తీసుకుందామంటూ ప్రతిజ్ఞ చేశారు. వర్శిటీ యోగా కేంద్రానికి చెందిన విద్యార్థిని చేసిన నృత్యం అందరినీ మంత్ర ముగ్ధులను చేసింది." ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ. భార్గవ తేజ,కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కూన రామ్ జీ,ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ జి. గణేష్ కుమార్, ఎ ఎన్ యు తాత్కాలిక రెక్టార్



ఆచార్య కే. రత్నషీలా మణి, తాత్కాలిక రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం,గుంటూరు ఆర్డీవో కృష్ణ కాంత్ లతోపాటు రాష్ట్ర ఉన్నత విద్యా మండలి అకాడమిక్ అడ్వైజరీ ఆచార్య జి రోశయ్య, వర్సిటీ పాలకమండలి సభ్యులు ఆచార్య కెసుమంత్ కుమార్, ఆచార్య జగదీష్ నాయక్,ఆచార్య ఎమ్ త్రిమూర్తి రావు, దూర విద్యా కేంద్ర సంచాలకులు ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు,ఎ ఎన్ యు పరీక్షల సర్వ నియంత్రణాధికారి ఆలపాటి శివ ప్రసాద రావు, అనుబంధ కళాశాలల ప్రచార్యులు, అధ్యాపకులు,జిల్లా లోని వివిధ శాఖలకు చెందిన సిబ్బంది,జిల్లా యంత్రాంగం, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం తెలుగు శాఖ విభాగాధిపతి, వర్శిటీ యూజీ కోర్సుల సమన్వయకర్త ఆచార్య నారి శెట్టి వెంకట కృష్ణారావు సభాధ్యక్షులుగా వ్యవహరించి తనదైన శైలిలో కార్యక్రమాన్ని యోగా యొక్క ప్రాధాన్యతను తెలియజేస్తూ,యోగా పై ప్రభుత్వము చేపడుతున్న కార్యక్రమ ఉద్దేశ్యాన్ని అర్థవంతంగా చెపూ అందరినీ ఆలోచింపజేశారు

# రాచకొండ శ్రీనివాస్,రాచకొండ సతీష్ లను పరామర్శించి సత్యనారాయణ.

**చిత్రపటానికి నివాళులు అర్పించిన బీజేపీ కొత్తపేట అసెంబ్లీ కో కన్వీనర్.ల గంద్రోతు వీరగోవిందరావు**



రావులపాలెం నివాస్ న్యూస్ ప్రతినిధి జూన్ 18. రాచకొండను పరామర్శించిన బీజేపీ నేత గంద్రోతు కొత్తపేట నియోజకవర్గంలోని రావులపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎన్డియే కూటమి నేత ప్రముఖ ప్రజా సేవకులు రాచకొండ శ్రీనివాస్ తండ్రి రాచకొండ సత్యనారాయణ ఇటీవల కాలం చేశారు. బుధవారం నాడు రావులపాలెంలో జరిగిన సత్యనారాయణ పెద కార్యక్రమంలో మాజీ డిఎస్పీ చిలకా వెంకట రామారావు బీజేపీ కొత్తపేట అసెంబ్లీ కో కన్వీనర్ గంద్రోతు వీరగోవిందరావు. బీజేపీ ఆలమూరు మండలం మాజీ అధ్యక్షులు నాగిరెడ్డి స్వామి తదితరులు పాల్గొని రాచకొండ శ్రీనివాస్ రాచకొండ సతీష్ లను పరామర్శించి

ఆయన చిత్రపటానికి పుష్పాలతో నమస్కరించుకుని నివాళులు అర్పించి సంతాపం వ్యక్తం చేశారు. పలు పార్టీల నాయకులు బంధువులు శ్రేయోభిలాషులు వ్యాపారులు సత్యనారాయణ చిత్రపటానికి నివాళులు అర్పించారు.

# కెనాల్ కాలువ మరమ్మతులు ప్రారంభం



భట్టిప్రోలు (బాపట్ల) నివాస్ న్యూస్ ప్రతినిధి వెల్లటూరు కెనాల్ కాలువ పూడిక తీసి కరకట్ల మరమ్మతులను బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డి.సి.అధ్యక్షులు కరుణ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో డి ఈ వేమూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బట్టు మల్లికార్జున రావు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్య దర్శి కనపర్తి సుందర్ రావు, భట్టిప్రోలు టౌన్ అధ్యక్షులు కుక్కల వెంకటేశ్వరావు, వేమూరు ఎస్సీ సెల్ కార్యదర్శి పోకూరి సురేంద్ర, భట్టిప్రోలు టౌన్ ఉపాధ్యక్షులు ఇబ్రహీం బేగ్, తెలుగు యువత నాయకుడు ఎడ్ల చిట్టిబాబు, లంక మురళి, ఇరిగేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగు అమ్మాయిని టాలెంట్ గుర్తించాల్సిందే..!



టాలీవుడ్ లో సైడ్ రోల్స్ తో పాటుగా చిన్న సినిమాల్లో హీరోయిన్ గా చేస్తూ మెప్పిస్తున్న భామ పూజిత పొన్నాడ. తెలుగు అమ్మాయి అయిన పూజిత రంగస్థలం లో ఆది పినిశెట్టి లవర్ గా కనిపించి అలరించింది. అందం అభినయం ఉన్నా సరే అమ్మడికి లక్ కలిసి రావట్లేదు. ఆమె చేస్తున్న సినిమాలేవి ఆడియన్స్ కి పెద్దగా రిజిస్టర్ అవ్వట్లేదు. వచ్చిన అర కొర అవకాశాలనే చేస్తూ కెరీర్ వెళ్లదీస్తుంది అమ్మడు. సినిమాల కన్నా ఫోటో షూట్స్ తో ఎక్కువ క్రేజ్ తెచ్చుకుంటుంది పూజిత. అందుకే అమ్మడి సోషల్ మీడియా ఫాలోవర్స్ కూడా ఎక్కువగానే ఉన్నారు. తరచూ తన లేటెస్ట్ ఫోటో షూట్స్ తో ఫాలోవర్స్ ని అలరిస్తుంది పూజిత. అయితే తన గ్లామర్ సైడ్ కన్నా తన క్యూట్ లుక్స్ తో ఆడియన్స్ ని ఎట్రాక్ట్ చేస్తుంది. లేటెస్ట్ గా అమ్మడు బీచ్ లో శారీ లుక్ లో ఫోటో షూట్ చేసింది. అది చూసిన కుర్రాళ్లు పూజిత నా హృదయ దేవత నువ్వే అంటూ కామెంట్స్ చేస్తున్నారు. వైట్ కలర్ శారీలో వావ్ అనిపించేలా అమ్మడి అందాలు కేక పెట్టిస్తున్నాయి. సరైన ఛాన్స్ వస్తే చాలు తన టాలెంట్ ఏంటో చూపించాలని చూస్తున్న పూజిత పొన్నాడకి అలాంటి అవకాశం రావట్లేదని చెప్పొచ్చు. లాస్ట్ ఇయర్ ఓదెల రైల్వేస్టేషన్ సినిమాలో సెకండ్ హీరోయిన్ గా నటించిన పూజిత ఆకాశ వీధుల్లో అనే సినిమాలో హీరోయిన్ గా నటించింది. ప్రస్తుతం రవితేజ రావణాసుర తో పాటుగా తమిళంలో భగవాన్ సినిమా చేస్తుంది పూజిత. తెలుగు అమ్మాయి కదా గ్లామర్ విషయంలో అడ్డు చెబుతుందేమో అనుకుంటే తను చేస్తున్న సినిమాల్లో లిప్ లాక్స్ ఇస్తూ ఫుల్ కోపరేట్ చేస్తుంది పూజిత. అలాంటిది స్టార్ ఛాన్స్ వస్తే రెచ్చిపోకుండా ఉంటుందా చెప్పండి. కానీ అలాంటి ఛాన్స్ ఒకటి ఇచ్చి ఆమెను ఎంకరేజ్ చేస్తే మాత్రం పూజిత నెక్స్ట్ లెవల్ లో ఉంటుంది.

# 'పౌజీ' కోసం వాళ్లిద్దరి మధ్యా పోటీ!






పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా భారీ లవ్ అండ్ వార్ ని హను రాఘవపూడి తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా భారీ లవ్ అండ్ వార్ పౌజీ ని హను రాఘవపూడి తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. 1800 ఏళ్ల కాలం నాటి పీరియాడిక్ స్టోరీలో అద్భుతమైన లవ్ స్టోరీని ఆవిష్కరి స్తున్నాడు. ఇందులో అందమైన ప్రేమ కథతో పాటు అంతకు మించి కళ్లు చెదిరే భారీ యాక్షన్ ఎపిసోడ్లు కూడా ఉంటున్నాయి. ఇందులో డార్లింగ్ కి ప్రభాస్ కి జోడీగా ఇమ్మాన్వీని ఎంపిక చేసిన సంగతి తెలిసిందే లాంచింగ్ రోజే అమ్మడు అభిమానుల మనసులు దొచేసింది. తన అందచందాలతో నెట్టింట సంచల నమైంది. అటుపై డాన్సులో తానెంత ప్రొఫెషనల్ అన్నది ఓ వీడియో ద్వారా అర్దమైంది. అంతటి ట్యాలెం టెడ్ బ్యూటీ ఇంతకాలం ఎక్కడ ఉంది? అనే చర్చకు తెరి తీసిందంటే? ఇమాన్వీ పై ఏ రేంజ్ లో హై వచ్చిందో అర్దమవుతుంది. ఇమాన్వీలో ఇవన్నీ చూసే హను ఛాన్స్ ఇచ్చాడన్నది అంతే వాస్తవం. కంటెంట్ లో ఏది బెస్ట్ అంటే..? అయితే ఇందులో సెకెండ్ లీడ్ కూడా ఒకటుంది. ఆ పాత్ర కోసం ఇప్పటికే మృణాల్ ఠాకూర్ ను పరి శీలిస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. కానీ మృణాల్ నటిస్తే ఫ్రెష్ ఫీల్ రాదు ? అన్న ఆలోచనలోనూ హను ఉన్నాడుట. ఈ నేపథ్యంలోప్రత్యామ్నాయంగా బాలీవుడ్ బ్యూటీ దిశాపటానీని పరిశీలిస్తున్నారుట. కల్కి 2898 లో దిశా నటించిన సంగతి తెలిసిందే. తెరపై కనిపించింది కాసేపే అయినా ప్రేక్షకుల్ని ఎంగేజ్ చేసింది. ఈ నేపథ్యంలో మృణాల్ కంటే దిశా పటానీ అయితే బాగుంటుందని మేకర్స్ భావిస్తున్నారుట. అయితే ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని సమాచారం. దీంతో మృణాల్–దిశా పటానీ మధ్య ఛాన్స్ విషయంలో పోటీ కనిపిస్తుంది. మృణాల్ ఠాకూరు కూడా ఇప్పటి వరకూ ప్రభాస్ తో నటించే ఛాన్స్ రాలేదు. అలాంటి అవకాశం కోసం ఎదురు చూస్తోంది. ఇప్పుడా ఛాన్స్ వచ్చినట్లే వచ్చి చేజారుతున్నట్లు కనిపిస్తుంది.

# శ్రీలంక తీరంలో బికినీ బ్యూటీ వేషాలు

ఇటీవల సమ్మర్ హీట్ అంతకంతకు పెరుగుతోంది. దీంతో సెలబ్రిటీలంతా మాల్దీవుల ప్రయాణంలో ఉన్నారు. ఇటీవల సమ్మర్ హీట్ అంతకంతకు పెరుగుతోంది. దీంతో సెలబ్రిటీలంతా మాల్దీవుల ప్రయాణంలో ఉన్నారు. గోవా టూరిజం అంతకంతకు దిగజారుతోందని నివేదికలు ఉన్నా .. లక్ష్యద్వీప్ టూరిజాన్ని డెవలప్ చేయాలని ప్రభుత్వం పూనుకున్నా.. మాల్దీవులకు డిమాండ్ తగ్గలేదు. ఒంటరి దీవుల్లో చిల్ అయ్యేందుకు తారలు ఆసక్తిగా ఉన్నారు. అయితే ఇతరులకు భిన్నంగా నేహా శర్మ ఇటీవల శ్రీలంక తీరంలో తళుక్కున మెరిపించింది. బ్లాక్ మోనోకినిలో హృదయాలను కొల్లగొట్టింది. బీచ్ లో అందమైన భంగిమలతో నేహా శర్మ చెలరేగిపోయింది. నేహా ఫిట్‌నెస్ ఫ్రీక్ అన్న సంగతి తెలిసిందే. జిమ్‌లు స్టూడియోల వెలుపల ఎక్కువగా కనిపిస్తుంది. ఇప్పుడు కూడా జిమ్ లో కసరత్తులు చేసాకే ఇలా బీచ్ లో ప్రత్యక్షమైంది. ప్రస్తుతం ఈ ఫోటోలను యువతరం వైరల్ గా షేర్ చేస్తున్నారు. ఈసారి సీక్వెల్‌లో చించేద్దాం! కెరీర్ మ్యాటర్ కి వస్తే.. నేహా చివరిగా విజయ్ దేవరకొండఫ్యామిలీ స్టార్‌లో అతిథి పాత్రలో కనిపించింది. కానీ ఈ సినిమా ఫ్లాపైన సంగతి తెలిసిందే. టాలీవుడ్ బాలీవుడ్ లో కొన్ని పెద్ద సినిమాల్లో నటించినా కానీ నేహా శర్మ ఫేట్ మారలేదు. కాంపిటీషన్ లో ఈ భామ వెనకబడింది. నేటితరం చిల్లింగ్ గాళ్స్ రేసులో దూసుకుపోతున్నా, నేహా కేవలం మోడలింగ్ అసైన్ మెంట్స్ ఇన్ స్టా పోస్టులకు పరిమితమైంది. హేరాఫేరి 3 లో నటిస్తోందని కబురందినా కానీ ఈ సినిమా తాజా అప్ డేట్ అందలేదు.

**నివాస్ సినిమా న్యూస్**

# వీరమల్లుతో అందాల భామ.. అంతా సిద్ధం..!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ క్రిష్ కాంబోలో వస్తున్న భారీ బడ్జెట్ మూవీ హరి హర వీరమల్లు సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది. సినిమాలో ఇప్పటికే నిధి అగర్వాల్ జాక్వెలిన్ లాంటి అందాల భామలు నటిస్తుండగా మరో అందాల భామ నోరా ఫతేహి కూడా భాగం అవుతుందని తెలుస్తుంది. బాహుబలి సినిమాలో ఇరుక్కుపో సాంగ్ తో పాపులర్ అయిన నోరా ఓ పక్క బాలీవుడ్ సినిమాలతో బిజీ బిజీగా ఉంటుంది. అయితే సౌత్ నుంచి ముఖ్యంగా టాలీవుడ్ నుంచి ఏ చిన్న ఛాన్స్ వచ్చినా సరే కాదనకుండా చేస్తుంది అమ్మడు. పవన్ కళ్యాణ్ హరి హర వీరమల్లు సినిమా లో కూడా నోరా ఫతేహి రిజిస్టర్ అయ్యే రోల్ లో నటిస్తుందని తెలుస్తుంది. ఈ నెల చివరన మొదలయ్యే షెడ్యూల్ లో నోరా పాల్గొంటుందని తెలుస్తుంది. ఆమెతో కీలక సన్నివేశాలు ఈ షెడ్యూల్ లో షూట్ చేస్తారని తెలుస్తుంది. వీరమల్లు సినిమాలో తన పాత్రతో మరోసారి తెలుగు ఆడియన్స్ ని అలరించనుంది నోరా ఫతేహి. వచ్చిన ప్రతి ఛాన్స్ వదలకుండా చేస్తూ వస్తుంది నోరా. అందాల భామ బాలీవుడ్ సినిమాల్లో ఎక్కువగా స్పెషల్ సాంగ్స్ లో అలరిస్తుంది. తెలుగులో కూడా అలాంటి ఛాన్స్ లే వస్తుండటంతో ఇక్కడ కూడా తన టాలెంట్ చూపిస్తుంది. ఇక వీరమల్లు లాంటి ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ లో నటించడం ఆమె కెరీర్ గ్రోత్ కి హెల్ప్ చేస్తుందని చెప్పొచ్చు. హరి హర వీరమల్లు సినిమా క్రిష్ ఎంతో అద్భుతంగా తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తుంది. సినిమాలో ఫ్యాన్స్ అంతా సరికొత్త పవన్ కళ్యాణ్ ని చూస్తారని తెలుస్తుంది. కీరవాణి మ్యూజిక్ అందిస్తున్న ఈ సినిమాకు మ్యూజిక్ కూడా మరో హైలెట్ అయ్యేలా జాగ్రత్త వహిస్తున్నారని తెలుస్తుంది. కొన్నాళ్లుగా షూటింగ్ వాయిదా పడుతుండగా ఈసారి పవన్ సినిమా పూర్తి చేసేందుకు పూర్తి డేట్స్ ఇచ్చినట్టు తెలుస్తుంది. ఏ.ఎం.రత్నం నిర్మిస్తున్న ఈ సినిమా పవర్ స్టార్ ఫ్యాన్స్ అందరిని మెప్పించేలా చేస్తుందని అంటున్నారు. ఈ సమ్మర్ రిలీజ్ ప్లాన్ చేస్తున్న ఈ సినిమా సమ్మర్ కి కుదరకపోతే దసరాకి వాయిదా వేసే ఛాన్స్ ఉందని టాక్.